Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 15

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO

మంగళవారం 17-4-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు


ప్రసవమైన తరువాత... తల్లులకు బాధ్యత...
మీ ఆరోగ్యము కాపాడుకొనుటకూ, బిడ్డ పోషణకు అవసరమైన తగినపాలుకూడా వృద్ధి చేసుకొనవలెను. ఈ రెండు కార్యములు సాధించ. హైట్రోటి (High Tiro) టానిక్ వాడవలెను. ఆరోగ్యవంతమైన తల్లిని, బిడ్డను, పెంచుటకు వెంటనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్లు: దాదా & కంపెనీ (ఆంధ్ర), విజయవాడ-1. (ఆంధ్రప్రదేశ్)

రాష్ట్రాలవారీగా కొత్త లోక్‌సభ సభ్యుల ప్రమాణస్వీకారం

తాత్కాలిక సభాపతి గోవిందదాస్ అధ్యక్షతన సమావేశం ప్రారంభం

తెలుగు, తమిళం, హిందీ, ఆంగ్లభాషలలో వివిధప్రాంతాలవారి ప్రమాణవచనాలు

తొలిసమావేశంలో ఉత్సాహభరిత దృశ్యాలు:

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:

దేశక్షేమం, ప్రజాశ్రేయస్సు నిమిత్తం పెద్దబాధ్యత పైనవేసుకొనబోతున్న ఈ చరిత్రాత్మకమైన సందర్భంలో సమావేశ కార్యకలాపాలు ప్రారంభించేముందు సభ్యులంతా కాస్త సేపు లేచి, మౌనంగా నిలుచోవాలని లోక్‌సభలో తాత్కాలిక సభాపతి సేఠ్ గోవిందదాసు నేడు సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించేముందు సూచించారు.

సభ్యులు ఆయన ఆదేశాన్ని పాటించారు. సరిగా 11 కొట్టే సరికల్లా సేఠ్ గోవిందదాసుతోసహా మార్షల్ ప్రవేశించారు. పట్టు లాల్చీ ధరించిన సేఠ్ గోవిందదాసు మొదట హిందీలోను, తరువాత ఆంగ్లంలోను ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ గోవిందదాసు కేంద్ర కాపనసభకు అతి పిన్నవయస్సుగల సభ్యుడు. ఎన్నికయితూ వచ్చారు. ఇప్పటికు తృతీయ లోక్‌సభ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించడానికి తాత్కాలిక సభాపతిగా వ్యవహరిస్తున్నారు.

మొట్టమొదట శ్రీ నెహ్రూతో కార్యదర్శి పిలిచారు. సభ్యులు దీర్ఘకాల కరతాళధ్వనులు చేశారు. శ్రీ నెహ్రూతమ స్థానంనుంచి లేచి, వేదికపైనున్న సభాధ్యక్షుడుగారివద్ద హిందీలో ప్రమాణస్వీకారం చేశారు.

రాజ్యాంగాన్ని శిరసావహించడంలో తరువాతి ప్రధాని నిజమయిన విశ్వాసాన్ని "గట్టిగా దృఢపరుస్తూ" శ్రీ నెహ్రూ సభ్యులుగా ప్రమాణం తీసుకున్నారు ఇతర సభ్యులు "భగవంతుని పేరుతో" ప్రమాణంచేశారు తరువాత శ్రీ నెహ్రూ చెయిర్మన్‌తో కరచాలనంచేసి రిజిస్టరులో సంతకం చేశారు.

పిదప మంత్రి మండలిలోని ఇతర సభ్యులు ఆంగ్ల, హిందీ, తమిళం, తెలుగులలో ప్రమాణస్వీకారం గావించారు.

తమిళంలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీమతి సౌందరం రామచంద్రన్, తెలుగులో శ్రీ వి. యస్. మూర్తి ప్రమాణం చేశారు.

మంత్రుల తరువాత సభ్యులు అక్షరక్రమంలో ప్రమాణం తీసుకున్నారు. ఆ లెక్కన "ఆంధ్రా"అన్న పదంలో ఇంగ్లీషు అక్షరం 'ఏ' మొదట వున్నందున ఆంధ్రనుంచి ఎన్నికైన సభ్యులు మొదటగా ప్రమాణస్వీకారం చేశారు. రిజిస్టర్లో సంతకాలు చేశారు.

మూడవసభాపతి అనంతశయనం అయ్యంగారు ప్రమాణస్వీకారానికి కష్టంతోగా సభ్యులు ప్రత్యేకంగా హర్షధ్వనులు గావించారు. శ్రీ అయ్యంగారు బీహారు గవర్నరుగా త్వరలో పదవిని స్వీకరించనున్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో కొద్దిమందిగా సభలో అన్నివర్గాల సభ్యులుతీవ్రధ్వనులుగావించారు. శ్రీ నెహ్రూ కొంచెం పాలిపోయినట్లు, నవ్వుబడినట్లు కనుపించారు. 16 కోటుల క్రితం జబ్బుపడిన పిదప తిరిగి వైఖరు వచ్చి అందరికీ కనుపించడం ఇదే ప్రథమం. ఏప్రిల్ 10 న ముగ్రులు ప్రమాణం స్వీకరించిన సందర్భంలో శ్రీ నెహ్రూ రాష్ట్రపతి భవనానికి వెళ్లారు. కేబినెట్ సమావేశంలో జరిగిన కార్యక్రమం అనంతరం కార్యదర్శి సమావేశంలో కాస్సేపు పాల్గొన్నారు.

మొంటార్జీతో కలుగ్గ పెరుగుతున్న కమ్యూనిస్టు వాయకుడు శ్రీ హీరేన్ ముఖర్జీ మొట్టమొదట శ్రీ నెహ్రూతో కరచాలనంచేసి ఆయన ఆరోగ్యం ప్రశ్నించారు. ఫ్రాంక్ ఆంథోనీ, ఎ. కె. గోపాలన్, తిరుపతి ప్రతిపక్ష వాయకులు కూడా శ్రీ నెహ్రూను కుశల ప్రశ్నలు వేశారు.

లోక్‌సభ సమావేశం ప్రారంభం కావడానికి చాలా సేపు ముందుగా సభ్యులు సభలోకి జట్టు జట్టుగాను, విడివిడిగాను, రాబోగారు. పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. క్రొత్తవారు ఒకరికొకరు పరిచయం గావించుకున్నారు.

శ్రీ నెహ్రూ సభకు రావడానికి ముందుగా వచ్చారు. మంచుకలెవుంటే తెల్లని దుస్తులు ధరించారు. చొక్కా గుండీలు పెట్టుకునేచోట ఒక ఎర్ర గులాబీపూవు పెట్టుకున్నారు. చంకలో ఆకుపచ్చని ఫైలు ఒకటున్నది. సభలో 40 నిమిషాలపేపు కూర్చున్నారు.

ముందువరుసలో కూర్చున్న క్రొత్తవారిలో శ్రీ ఛేదీ, శ్రీమతి కారదా ముఖర్జీ, కృష్ణ మెహతాబ్, యు. సి. త్రివేది వున్నారు. శ్రీ అనంతశయనం అయ్యంగారు వచ్చేసరికి ముందు వరుసలో ఖాళీలేదు. వెంటనే శ్రీమతి రేణుకారాయ్ గౌరవసూచకంగా తమ స్థానం ఖాళీచేసి ఇచ్చారు.

ఫలహారాల నిమిత్తం సభ కాస్సేపు వాయిదాపడింది. తరువాత ప్రమాణస్వీకారం కొనసాగింది. రేపుకూడా జరుగుతుంది.

ముప్పాతిక ముప్పీసం నేనే చేస్తా నండీ-షేపరిస్థితం-కంటేవస్థం-పీరా పొయ్యడం-ఇన్నీ చేశాక ఆ కవిగారొచ్చి బరుకూబరుకూ వాలు గతరాలు బడుతూకూడు-దానికి కాయల్టీ పెంచాల్ట—

ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: ప్రధాని నెహ్రూ నేడు చాల కులాసాగానూ, ఇదివరకటికన్నా కాస్త మెరుగుగానూ కనిపించారని నేటి ఉదయం రాష్ట్రపతి భవనంలో జరిగిన జాతీయగీతం మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా ప్రధానిని చూచినవారు వెల్లడించారు.

16 కోటాల్రక్తం బుగ్గతకు లోనై కోలుకున్న తరువాత ప్రధాని ఇలు దాటి కాపటం ఇది రెండవసారి.

ప్రమాణస్వీకారాలు ముగిశాక మరో మూడు కాల్లు నిమిషాలకు ప్రారంభమాతయినగా ప్రధాని రాష్ట్రపతి భవనం చేరుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రధానమంత్రి చాల కులాసాగా పంతొమ్మిదిమందినీ నవ్వుతూ పలకరించారు. మామూలుకన్నా ప్రధాన మంత్రి మంచి ఉత్సాహంతో కనిపించారు.

నెహ్రూకు అభినందనలు

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 16. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో భారత ప్రధాని నెహ్రూకు ఉత్తర విజయోత్సవ ప్రధాని శ్రీ ఫామ్ వాన్‌డాంగ్ అభినందన సందేశం పంపారు. పటిష్టమైన, అభ్యుదయ వాయకమైన నవభారత నిర్మాణంలో శ్రీ నెహ్రూకు మునుపటికంటే ఘన విజయాలు సిద్ధించాలని ఆయనకోరారు.

పిఫాన్ చీర; కాషాయ వస్త్రాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: తెల్లని ఖాదీ టోపీతోపాటు రంగురంగుల తలపాగాలు, తళుకుబెళుకు చీరెలు. కాషాయ వస్త్రాలు, కూడా కనుపించడం లోక్‌సభలో నేడొక విశేషం.

ప్యామీ రాజేశ్వర రావు కాషాయవస్త్రాలు ధరించారు. అదే రంగు టోపీ పెట్టుకున్నారు దీనికి పరిగా విరుద్ధమైన ఫిక్కీలో జయపూరు మహారాణి గాయత్రీదేవి లేత నీలంరంగు పిఫాన్ చీర ధరించి వచ్చారు.

పొడుగాటి కాళ్ళాలు - చూరీదార్లు ధరించినవారు పైనుంచిదిగువ మీదు మోకాళ్లవరకు గుండీలు పెట్టుకుని కోటు వేసుకున్నవారు, చొక్కా, ధోవతి ధరించినవారు, లుంగీ-చొక్కా వేసుకున్నవారు, అంతా రావడం సభలోని వివిధ ప్రాంతాల వేషభూషల పొందర్యాని కొక చక్కని నిదర్శనం.

అదేరీతి కనపార్టీ సభ్యులుముగ్గురు నీలంరంగు టోపీలు పెట్టుకుని ప్రతిపక్షాల వరుసలో ప్రముఖంగా కనుపించారు. వారిలో గెడ్డంపెంచిన ఒక మూలాకూడా వున్నారు.

ఎర్రని టోపీలు సోషలిస్టులవి. ఈసారి కనుపించలేదు. కాని, కెంపు వర్ణం లోలేని టోపీ మాత్రం ఒకటి కనుపించింది

అలహాబాద్ పోలీసు కాల్పులపై న్యాయవిచారణ

8 మంది పార్లమెంటుసభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16. శ్రీ లందటి శనివారంనాడు అలహాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పులను గురించి న్యాయవిచారణ జరిపించవలసినదిగా ఎనిమిదిమంది పార్లమెంటు సభ్యులు నేడిక్కడ జరిగిన ఒక ప్రకటనలో కోరారు.

ఈ ప్రకటనమీద సంతకాలు చేసిన వారిలో లోక్‌సభలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఆచార్య హీరేన్‌ముఖర్జీ, శ్రీయుతులు ఆర్. ఇంద్రజిత్ గుప్తా, భూపేష్‌గుప్తా, శ్రీమతి రేణూచక్రవర్తి ప్రభృతులు ఉన్నారు. ఈ కాల్పులో మృతులు, లేదా క్షతగాత్రుల కుటుంబాలకు నష్టపరిహారం యివ్వాలని కూడా వీరు కోరారు.

"అలహాబాదులో శాంతియుత ప్రదర్శనలమీద పోలీసులు కాల్పులు జరుపుడాయన్న వార్త మాకు దిగ్భ్రాంతి కలిగించింది అదనపు సిటీ మేజిస్ట్రేటును దర్యాప్తు జరుపవలసినదిగా ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేజిస్ట్రేటు, జిల్లా మేజిస్ట్రేటు అజ్ఞలకు లోబడి పనిచేస్తారా కాబట్టి ఆలాంటి దర్యాప్తువల్ల ఉపయోగం ఉండదు

కాబట్టి ఒక హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన న్యాయవిచారణ జరిపించవలసినదిగా మేము కోరుతున్నాము" అని యీ ప్రకటనలో ఉంది.

నక్షత్రాకృతి ఉపగ్రహం

సప్తర్షి మండలానికి ప్రయాణం

మద్రాసు, ఏప్రిల్ 16: కోడూరు జాతీయుడు శ్రీ వి. కొరప్పాటి శ్రీంది విధంగా వ్రాస్తున్నారు:

"నిన్నటి జాన్‌మూన్ శిక్ష లేదీ రాత్రి 9-40 గంటలకు అద్భుతంగా ఒక నక్షత్రాకృతి మనుషులు పొలియుండువేది నెలరుతి మూలనుండి తేజోవ్యాదితకు సప్తఋషి మండలమునకు సమీపముగా వెళ్లుట మేము చూసియున్నాము. తర్వాత ఒక తెడవ జాబినిచూసి ప్రజలతో విచారించగా ఎవరికీ తెలియనట్లు ఊరుకున్నారు.

కృషిలో సమగ్రత, వ్యక్తిత్వంలో పరిపూర్ణత గల మహనీయుడు

దేశోద్ధారకునికి మంత్రి పి. వి. నరసింహారావు జోహార్లు: రేడియోలో ప్రత్యేక ప్రసంగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 16:

"ఒక స్పష్టవిశాలమార్గము. దానిపై దృఢముగావడే అడుగులు. యాత్రాంతముదాకా అవసరమైన పాథేయము వున్నటువంటి మహాపురుషులలో శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు ఒకరు. మరొక గొప్ప సుగుణము వారిలో కనవడేది ఇది-వారి కృషిలో ఒక సమగ్రత, వారి మూర్తిలో వ్యక్తిత్వములో ఒక సంపూర్ణత కనపడతాయి" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయ, సమాచారశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇవాళ రాత్రి ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రమునుంచి దేశోద్ధారక శ్రీ కాశీనాథుని 24 వ వర్ధంతి సందర్భమున శ్రద్ధాంజలిని సమర్పిస్తూ చెప్పారు.

శ్రీ పి. వి. నరసింహారావు తమ ప్రసంగములో ఇలా చెప్పారు: "నేడు దేశోద్ధారకులైన కాశీనాథుని నాగేశ్వరరావుగారి స్మరణదినము. కైలాసవాసులైన నేడు 19 వ శతాబ్దములో ఆవిర్భవించిన ఆంధ్రమహా పురుషులలో ఒకరు.

'వీరు కృష్ణాజిల్లాలో జన్మించడము బందరు, గుంటూరు, మద్రాస్ పట్టణాలలో విద్యాభ్యాసము చేయడం, విద్యాధికులై పుండేకూడా వ్యాపారవృత్తిలో ప్రవేశించడము, మొదట కలకత్తాలోను, తరువాత బొంబాయిలోను తామే చేసిన నిరంతర కృషివలన పెద్ద వ్యాపారస్థులై లక్షలు గడించడము, తరువాత జాతీయోద్యమంవల్ల ప్రభావితులై రాజకీయ నైతిక్య ప్రబోధము ప్రజలలో కలిగించడానికి దేశభాషలలో పత్రికా ప్రచురణ అత్యవసరమని గ్రహించి 1908 లోనే ఆంధ్రపత్రికను వారపత్రికగా ప్రకటించడము, తరువాత మద్రాస్‌నకు వచ్చి 1914 నుండి దాన్నే దినపత్రికగా ప్రచురించడము, నిమ్నజాతి ఆంధ్రోద్యమానికి కూడా పత్రికద్వారా అఖండమైన బలము పుట్టేటట్లు, కలిగించడము తెనుగుజాతి సమగ్ర కృషికి నిలువుటద్దాలుగా వున్న ఉగాది సంచికలు వెలువరించడము, తరువాత మహాత్ముని శాయకునిగా స్వీకరించి అఖిలభారత జాతీయ మహాసభ కార్యవర్గములో పండ్రెండు ఏళ్ళపాటు సభ్యుడుగా వుండి కాలాగారవాసము కూడా చేయడము; ఈ విషయాలన్నీ తెలుగు వారందరికి పరిచితాలే అయితే, వీరిలో ప్రత్యేకముగా స్ఫుటముగా కనబడేవి; అరుదైనవి కొన్ని సుగుణాలు వున్నాయి.

"మొదటిది వారిలోవుండే ఉదాత్తత పెద్దతనము, అంతేభారీతనము తళుకుగా ఆ యుగపు గొప్పవారిలో సాధారణముగా కనబడేది. ఒక పెద్ద పర్వతమలోనుంచి దొలచి, మలిచిన ఉదాత్త మూర్తిలాగా వారు పొడుకొస్తారట్టి. 'కైలెంట్సు' అంటాము అల్లాగ నాగేశ్వరరావుగారు అట్టివారు.

రెండు-వారు గొప్ప ఆస్తిపరులు అవిద్యాసులు వారి జీవితమార్గము తుదవు మన్నట్టిదైన గమ్యస్థానము ఒకటి వుండేది, అల్లాగ, ఆస్తిపరిశీలనగా వి వుండడం, కనుక ఆగమ్యస్థానము చేరడానికి ఒకబాట తీర్చి దిద్దుకొని తేనుకున్నట్లు వుండేవారు. మనందరికి ఎక్కడికి వెడతామో ఎందుకు వెడతామో తెలియనట్లు వుంటాము. కనుక ఒక గొప్పస్పష్ట జీవితమార్గము వున్నట్లు వుండం గాలికి ధూళికి ఇటూఅటూఎగిరిపోతున్నట్లు వుంటాము. వారలాకాదు. ఇందాక చెప్పినట్లు ఒక లక్ష్యము, ఒక స్పష్ట విశాలమైన మార్గము, దానిపై దృఢముగా పయనే అడుగులు యాత్రాంతముదాకా అవసరమైన పాథేయము వున్నటువంటి మహా పురుషుల్లో నాగేశ్వరరావుగా కొకరు.

"మరొక గొప్ప సుగుణము వారిలో కనబడేది ఇది. వారికృషిలో ఒక సమగ్రత. వారిమూర్తిలో, పర్సనాలిటీలో ఒక సంపూర్ణత కనబడుతాయి, ఎందరో ప్రముఖులు ఒక్కొక్క కార్యరంగంలో కేవలం బాగా కృషి చేస్తూ మిగిలిన వాటిని చేటిసీ పట్టించుకోరు. కళ్ళకు కంతలు కట్టుకున్నట్లు ఇటూ అటూ చూడడము పాహిత్యమునలోనో భాషారంగంలోనో, సంఘమతి సంస్కరణలలోనో రాజకీయ లోకంలోనో పడిపోయి వాని లోనే కృషిచేస్తూ వుంటారు. నాగేశ్వరరావుగారు అల్లాకాదు. వ్యాపారం లోతుపాతులు తెలిసిన ధీశాలి. భగవద్గీతకు వ్యాఖ్యానము వ్రాసిన తాత్వికుడు, భాగవతుడునూ. పత్రికా సంపాదకుడు, విజ్ఞాన సర్వస్వ సంపాదకుడు, ఆంధ్రవాఙ్మయ చరిత్ర రచయిత. అటు ఆంధ్రసాహిత్య పరిషత్ పండితులకు, ఇటు పరదయితులకు-కవులకు అందరికి చేదోడు వాదోడుగా వుండి ప్రోత్సహించిన రసజ్ఞుడు అర్థించినదాన్ని సంతసించిపెట్టిన దాత వీరుడు. ఆయన జీవిత చరిత్ర పలుపై సంతత్సరాలు తెనుగు నాటి కథ. ఆయనవంటివారు ఇప్పటికీ నేడు వారివూర్చి తెలుగులోనూ మాటల్లో చెప్పడము ఇల్లాగ, వారిని స్మరించుకోగలడము భాగ్యమనుకుంటాను!

మద్యనిషేధ కార్యకర్తల సమ్మేళనం

విజయవాడ, ఏప్రిల్ 15: శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (ఎం. ఎల్. సి.) అధ్యక్షతన ఈనెల 25 న ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ కార్యకర్తల సమ్మేళనము యిక్కడ జరుగుతుంది.

విరాళాలతో 14 పెళ్ళిళ్ళు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, ఏప్రిల్ 15 పలువురు ప్రముఖులఎదుట అబ్దుల్ జబ్బార్ అనే సంఘసేవకుడు ఒక ముస్లిం అనాథకన్యకూ, తగిన వరునికీ వివాహం జరిపించాడు. ఈ పెళ్ళి కేవలం విరాళాలమీద పడిపోవాడు శ్రీ జబ్బార్. ఆయన యిదివరకే యిటువంటి పంచ్చార కళ్యాణాలు 18 జరిపించాడు.

శ్రీ జబ్బార్ విజ్ఞప్తికి యీ వివాహ సందర్భంలో కూడా 100 రూపాయల విలువైన బట్టలూ 107 రూపాయల నగదూ వసూలయ్యాయి. ఇవి సరోపెళ్ళికి వినియోగిస్తారు. ఇవి కేవలం ఒక జాతివారికో మతంవారికో పరిమితంగా సేవే ఉద్దేశాలుకావని తను జరిపించినవాటిలో రెండు వివాహములో ముస్లిం మేరకములని శ్రీ జబ్బార్ చెప్పారు.

ఒక బహిరంగసభలో తనమధ్య ఆయన 200 రూపాయల విరాళాలు వసూలు చేశారు కూడా.

తిరుపతి కొండపైకి రెండవ మార్గ నిర్మాణం నిలుపుదల

దేవస్థానమువారికి ప్రభుత్వ ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 16: తిరుపతిలో కొండపైనుంచి రెండవ రాస్తా నిర్మాణానికి జరుగుతున్న కృషిని నిలుపుదల చేయవలసిందిగా ప్రభుత్వము దేవస్థానమువారిని కోరారు.

కాశీ, రామేశ్వరములలో తిరుపతి దేవుని పేర కట్టదలచిన సత్రాల నిర్మాణ విషయంకూడా పునరాలోచన చేయవలసిందిగా ప్రభుత్వము సూచించారని తెలుస్తోంది.

తిరుపతి దేవస్థానము కార్య నిర్వహణ ఉద్యోగి ప్రభుత్వ అనుమతిలేనిదే బయట పర్యటనలకు వెళ్లకూడదని కూడా తెలుపబడినట్లు తెలుస్తోంది.

కాళహస్తిలో తిరుపతి దేవస్థానమువారు కట్టదలచిన లక్ష రూపాయల సత్రానికి వెంటనే పని ప్రారంభమవుతున్నట్లు తెలుస్తోంది. ఇది గాక మైసూరు మహారాజా ఇచ్చే విరాళముతో మరొకసత్రము, కాళహస్తి దేవస్థానము పక్షాన మరొకసత్రము నిర్మాణము కొనసాగుతున్నవి. కాళహస్తిలో దేవాలయం అభివృద్ధికి, యాత్రికుల సౌకర్యాభివృద్ధికి పర్యతీసుకోబడుతోందని మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి చెప్పారు.

బ్రిటన్ జవళి పరిశ్రమకు రక్షణ

బ్రాడ్‌ఫోర్డ్ ఏప్రిల్ 15: బ్రిటన్ పరోపా పమిట్టి విపణిలో చేరితే తమ జవళి పరిశ్రమకు దూర ప్రాచ్యదేశాల పోటీనుంచి రక్షణ కలుగుతుందని బ్రిటిష్ జవళి పరిశ్రమకు ప్రముఖుడైన ఫ్రాంక్ బిలటర్ బాటమ్ అన్నారు.

జవళిమిల్లుల మేనేజర్ల సమావేశంలో ప్రసంగిస్తూ సమష్టి విపణి నిబంధనల సమరించి, కామన్వెల్తు దేశాలనుంచి ఇక్కడికి వచ్చే వస్త్రాలపై సుంకాలు విధించబడతాయనీ, ఇంతేకాకుండా రాజకీయ కారణాలవల్ల బ్రిటన్ చేయలేకుండా వున్నపని తాత్కాలికంగా నెరవేరబోతున్నదనీ ఆయన అన్నారు.

రాష్ట్రపతి పదవికి డా. రాధాకృష్ణన్

లండన్, ఏప్రిల్ 16: భారతరాష్ట్రపతి పదవికి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అభ్యర్థిగా నిర్ణయించినందుకు స్వతంత్ర భారతదేశం లండన్ పత్రిక డిప్లొమ్యా కూర్చి ప్రకటించింది. రాష్ట్రపతి పదవికి ఆయనకంటె అర్హులెవరూ ఉండజాలరని కూడా యీ పత్రిక వ్రాసింది.

గ్లాస్‌ఫేములో సర్టిఫికెట్ సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: సభలో ఒక అస్సాం సభ్యుడు ప్రమాణస్వీకారంచేసే ముందు ఎన్నికల్లో తాను గెల్చినట్లుచూపే తన సర్టిఫికెట్‌ను గ్లాస్‌ఫేములో భద్రపరచి కార్యదర్శికి సమర్పించాడు. సభ్యులు నవ్వుగావ్యారు.

ఇతర సభ్యులు కొందరు మర్చిపోయారు అయినా వారికి ప్రమాణ స్వీకారం చేసేందుకు అనుమతి లభించింది.

మూలాకా హిఫ్జుర్ రహిమాన్ అస్వస్థులుగా వున్నందున ఆయనను ముందుగా ప్రమాణస్వీకారం చేయడానికి చెయిర్మన్ అనుమతి ప్రసాదించారు. శ్రీ రహిమాన్ ప్రమాణం చేసి ఇద్దరు సభ్యులు వెంటరాగా వెళ్ళిపోయారు.

కేంద్రవిద్యాశాఖ ఉపమంత్రి శ్రీమతి సౌందరం రామచంద్రన్

జంటనగరాలలో నిరుద్యోగ నివారణ అవశ్యకత

వర్తకులకు లఘుపరిశ్రమల మంత్రి విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: జంటనగరాల్లో నిరుద్యోగ నివారణకుగాను ముందుకువచ్చిన లఘు పరిశ్రమలను స్థాపించదలచినందుగా లఘుపరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య వర్తక లోకానికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ తమ సమావేశంలో వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరాము రెడ్డిగారు వార్షికము ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసయ్య ఇల్లాచెప్పారు.

"ప్రయోగశాలపరిశ్రమలకు ప్రభుత్వము సాధ్యమైనంత సహకారం చేయుటకు సిద్ధంగా వుంది. పశ్చిమగోదావరి పారిశ్రామికవాడలో అనేకమంది బయటినుండి వచ్చిన వారు ఏదోఒక పరిశ్రమను స్థాపిస్తున్నారు. పారిశ్రామికులు పంపిచేసుకున్నారు పంటనగరాలలో చిన్న పరిశ్రమలను అభివృద్ధిచేయుటకుగాను రెండేళ్లనుండి సంవత్సరానికి పదిలక్షల చేటాయిస్తున్నారు. ఎవరు ముందుకువస్తారు అనే ఆశతో ఉన్నారు. ఎవరు ముందుకువస్తారు అనే ఆశతో ఉన్నారు. మొత్తము వినియోగము గావుంచాలి.

నగరములో నిరుద్యోగ నివారణకుగాను పరిశ్రమలను ప్రారంభించదలచిన ధర్మపరులవారిపై నాలుగుంది. ఈ ప్రయత్నంలో గిరాకివున్న వస్తువుల ఉత్పత్తికి ప్రత్యేక కృషి కలిగించాలి. ట్రాన్సిస్టర్లను ఇక్కడ తయారు చేసుకోవచ్చును. అయినా జపాన్ నుండి దిగుమతి చేసుకుంటున్నాము"

శ్రీ ఎ. బలరామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెటింగ్ సంఘం ఎగుమతి అవుతున్న చిక్కులను తొలగించుటకు ప్రభుత్వము పూనుకుంటున్నదని చెప్పారు.

మంత్రులకు వ్యాపకము ఇవ్వడానికి సంఘం అధ్యక్షుడు శ్రీ కొట్టారు సీతయ్యగారు సంఘం ఏర్పడిన తరువాత సౌకర్యాల నిమిత్తము 33,920 లు ఖర్చు జరిగినట్లు చెప్పారు. రు 1,64,000 లు పెట్టి ప్రక్కనవున్న కి యకరాల స్థలమును మార్కెటు కమిటీ సంపాదించిందనీ, కార్పరేషన్ ప్లానునుకూడా మంజూరు చేశారని ఆశతో ఇల్లడించారు

శ్రీయుతులు ఉప్పల వెంకటరావు, పర్యాకారాయణస్వామి కూడా మాట్లాడారు.

16 మంది స్టేట్, డిప్యూటీ మంత్రులచే రాష్ట్రపతి సమక్షంలో పదవీప్రమాణాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేటి వుదయం రాష్ట్రపతి భవనంలో సహాయమంత్రులూ, ఉపమంత్రులూ మొత్తం 16 మందిచేత పదవీస్వీకార ప్రమాణాలు చేయించారు.

వీరిలో 15 మంది మొన్న శనివారంనాడు ఆయా పదవులకు నియమింపబడినారు. మిగతావారు, అదివరకే నియమింపబడినా, పదవీస్వీకారం చేయని శ్రీ మనూభాయ్‌షా.

ఈ కార్యక్రమం అయిన వెంటనే రాష్ట్రపతి శ్రీ కేశ్ గోవిందదాస్‌చేత లోక్‌సభ సభ్యుడుగా, రాజ్యాంగాన్ని అనుసరించి నడుచుకొంటానని ప్రమాణం చేయించారు.

లోక్‌సభ సమాజేమై సభాపతిని ఎన్నుకొనేవరకూ, ఆ పదవి కార్యక్రమాలు, విధులు నిర్వహించేందుకు శ్రీ దాస్‌ను రాష్ట్రపతి నియమించి వున్నారు అందుచేతి ఆయనచేతి విడిగా ప్రమాణం చేయించవలసి వచ్చింది.

ఈ ప్రమాణ స్వీకారోత్సవాలకు ప్రధాన మంత్రి, కాబినెట్ మంత్రులు మిందలైనవారు పలువురు హాజరైనారు

నేడు ప్రేక్షకుల గ్యాలరీలు క్రిక్కిరిసివున్నవి. సభ్యులలో కాంగ్రెసు, ప్రతిపక్షం, రెండింటా క్రొత్త ముఖాలు అనేకం కనుపించాయి స్థానాల కేటాయింపు జరుగనందున క్రొత్త సభ్యులకు మొదటి వరుసలో కూర్చున్నారు. ఆ వరుసలో వున్న పాతసభ్యులలో ఎ. కె. గోపాలన్, పర్వాలీ హనుమంతయ్య, ఫ్రాంక్ ఆంథోనీ, హీరేన్ ముఖర్జీ, త్యాగి, ప్రభృతులు కలరు.

తిరుమలై-తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

అనుభవపరులైన స్థపతులు మరియు బంగారు పనిహర్తలు వగైరాలనుండి యీ క్రింద తెలిపిన రాగి మరియు బంగారు మలామా వగైరా పనులకు కంట్రాక్టులు మీద లేబరుఛార్జీలకు 30-4-1962 సా॥ 4 గంటలకు లేక అంతకుముందు గా యీ క్రింది పంతకముదారునకు చేరునట్లుగా సీలువేసిన టెండర్లు దాఖలుచేయ గోరదమైనది. పనియొక్క సుమారు యెస్టిమేటు రు. 6½ (అరున్నర) లక్షలు. టెండరుతో రు. 200 (రెండువందలు) మూ॥తము ఎర్నెస్టు సొమ్ముక్రింద చెల్లించ వలెను. టెండర్లు పూర్తి రాగిపనికి, బంగారుమలామ పనికి, ఆకిరు బిగింపు పనులు వగైరాపనులకు వజారిరేట్లు తెలుపవలెను. మరియు వారు యిట్టిపనులు లోగడ యే దేవస్థానమునందైనను చేసియున్నట్లయిన ఆ వివరములు తెలుప వలెను తా॥ క్రిందిపనులు సంతృప్తిగా 8 నెలలకాలములోగా, రోజు ఒకటికి 20 మంది అనుభవపరులైన పనివార్లకు తక్కువలేకుండా నియమించి పని చేయించవలెను.

1. తిరుమల దేవస్థానములోని ప్రస్తుతపు బంగారుమలామ చేసిన శ్రీ ఆనందనిలయ విమానము ప్రాకారము గోడలయొక్క అంచులకు కొత్తరాగి కవరింగులు తయారుచేసి, బంగారుమలామ పూసి, తిరుమలై దేవస్థానములో బిగించుట.

2. బంగారు రేకుల మార్పునపులు.

3. పికిలీపని తరువాత 9 వరుసల బంగారురేకులతో రాగి కవరింగులకు బంగారుమలామ చేయుట.

టెండర్లు యీ క్రింది అయిటమ్‌ల ప్రకారము తమ లేబరుఛార్జీల రేట్లు తెలుపవలెను.

(1) తిరుపతిలోనున్న సమామూలా ప్రకారము రాగిపని చేయుట	రాగిపనిలో కిలోగ్రాము ఒకటి (86 తులములకు) రేటు; రాగిలో కిలోగ్రాం ఒకటికి తరుగు
(ఎ) (i) వాఖాన్ (వగిసీపని) పని (ii) అర్ధవాఖాన్, అర్ధసాదా (iii) సాదాపని	
(బి) తిరుమల దేవస్థానములో బంగారు రాగికవరింగులు సక్రమంగా బిగించుట	లంప్‌సమ్ రేటు
(2) తిరుపతిలో బంగారు రేకుల మార్పునపులు	తులం (11.664 గ్రాములు) ఒకటికి రేటు
(3) పికిలీపని తరువాత బంగారుమలామపని	do

ఇందుకు అవసరమైన సామగ్రి పనిముట్లు మినహా రాగి, బంగారు, విద్యుచ్ఛక్తి దేవస్థానము వారిచే సరఫరా చేయబడును. టెండరు దేవస్థానం అధికార్ల పర్యవేక్షణ క్రింద తిరుమలలోగాని లేక తిరుపతిలోగాని నిర్ణయించిన ప్రదేశమందు పని చేయవలెను. వీరికి ప్రయాణ ఖర్చులు, భోజన ఖర్చులు, మాత్రం యివ్వబడవు. టెండర్లు తమతో కూడా తమ స్వంత పనిముట్లు, పాదరసం, బొగ్గు, ఆసిడ్, విద్యుత్తుతో పనిచేసే డ్రిల్లులు, బ్లోయరు, గ్రైండింగు, మరియు ఇట్టి అవసరమయిన ఇతర వెల్డింగు పరికరములు, గ్యాస్ సిలిండర్లు వగైరాలు స్వంతంగా తేవలెను. టెండరును విభాగించుటకుగాని, యే కారణములు తెలుపకనే టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని నిరాకరించుటకు యెగ్జిక్యూటివ్ ఆఫీసరు అధికారములను రిజర్వు చేసికొని యున్నారు. టెండరు కురతులు మరియు ఇతర వివరములు, సమామూలా కొలతలు, పరిమాణములతో సహా స్వయముగా తిరుపతిలోని టి. టి. దేవస్థానము, ఆభరణముల విభాగమునుండి పొందవచ్చును.

టి. టి. దేవస్థానములు, తిరుపతి 12-4-62. } సి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

బహిరంగ ప్రకటన

మెసర్స్ తోట కైలాసం, కిరాణా మర్చంట్సు, పిన్నవారి వీధి, పరకంగల్లు, ఆంధ్రప్రదేశ్, భరమునందలి ముగ్గురి భాగస్థులలో ఒకరైన తోట కిరయ్య కీ॥శే॥ 9-9-1961 న చనిపోయినారనియు, అటువిమ్మట కూడా మిగతా ఇద్దరు భాగస్థులు అనగా 1. తోట కైలాసం మరియు 2. తోట లింగమూర్తి సదరు వ్యాపారమును అదే పేరు, వ్యవహారముతో నడుపుచుండి రనియు, యీవిధముగా క్రొత్తగా యేర్పడిన యీభరమును రింపునకు, కోటాల మంజూరునకు చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్సు & ఎగ్స్‌పోర్ట్సు, న్యూఢిల్లీ వారికి దరఖాస్తు చేయుచున్నదనియు, యిట్టి క్లెయిమునకు యెవరికైన ఆక్షేపణ లున్నయెడల యీ ప్రకటన తేదీ లగాయతు 3 వారములలోగా పై ఆఫీసరు గారికి తమ ఆక్షేపణలు దాఖలు చేయవలె ననియు ఈ ప్రకటన మూలంగా తెల్పడమైనది.

ఫార్ మెసర్స్ తోట కైలాసం.

పరకంగల్లు 16-4-62 } 1. తోట కైలాసం 2. తోట లింగమూర్తి —భాగస్థులు

టెండరు నోటీసు

తిరుపతి, తిరుమలదేవస్థానము కళ్యాణకట్టయందు 1962 మార్చి, ఏప్రిల్ నెలలో ప్రాసుపడిన తలనీలాలు 1962 మే నెల 1-వ తేదీన సా॥ 4 గంటలకు బహిరంగవేలములో తిరుమల కళ్యాణకట్ట ఆవరణములో విక్రయింపబడును. పాటలో పాల్గొనగోరువారు రు. 500 (అయిదువందల రూపాయలను) రొఖముగా వేలుఆఫీసరువద్ద చెల్లించి, పాటలో పాల్గొను అర్హత పొందవలెను. పై తలనీలాలు వసతియైన లాట్లుగా యీ క్రింద తెలిపినవిధముగా విక్రయింపబడును.

	పౌనులు
1. నిడుపాటి వెంట్రుకలు	50
2. పొట్టి వెంట్రుకలు	300
3. తుక్కు ,,	600

విజయము పొందిన పాటదారు, పాట కాట్టివేయబడిన వెంటనే పాట మొత్తము చెల్లించవలెను. ఈ వేలము తరువాత అధికారియొక్క అంగీకారమునకు లోబడి జరుపబడును. సి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుపతి, 12-4-62 } టి. టి. దేవస్థానములు.

బస్సు బోల్తా

18 మందికి గాయాలు

తిరుచినాపల్లి, ఏప్రిల్ 15: తిరుచినాపల్లినుండి తిరువరూర్ పోతైన ప్రయాణం చేస్తున్న ఒకబస్సు తిరువలగ్ సోతైవద్ద ఒక పొలంలోపడి తల్లక్రిందులయ్యింది 18 మంది ప్రయాణీకులకు దెబ్బలు తగిలాయి. వారిలో ఏడుగురు స్త్రీలు.

సవరణ

గురువారం కాలి కథయొక్క 100వ నోటు అడ్వర్టయిజుమెంటులో డిస్టిబ్యూటర్ల పేర్లు యీవిధంగా చదువవలెను.

ఆంధ్రా: అపరాజిత ఫిల్మ్స్ నైజామ్: విజయ డిస్ట్రిబ్యూటర్సు

రాయలసీమ. విజయపిక్చర్సు)

కనబడుటలేదు

గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకా, చేమకరం వాస్తవ్యులు శ్రీ కాడేపల్లి వెంకటశాస్త్రిగారు మద్రాసు వచ్చి 24-2-62 అనినుండి కనబడుటలేదు వయస్సు 75 సం॥ ఎత్తు 5 అడుగులు కంఠము ఎడమభాగమున చికిత్సచేసిన మచ్చ, దానిపైన గడ్డలుపుట్టి రక్తమ వచ్చుచున్నది. మతి అంతపరిగాలేదు ఆచూకీ తెలిసినయెడల దయచేసి వారి కుమారుడు సూర్యనారాయణశాస్త్రి తెలుపవలసినదిగా కోరుచున్నాను.

ఉచితము

"కాశ్మీర్ బ్యూటీ"

చేనేత చీరలు. 6 గజముల చీరలు రు. 8/- 2 చీరలు రు. 15/-. 3 చీరలు రు. 21/- పోస్టేజి ఉచితం. 3 చీరలు కొనువారికి బ్లౌస్‌బట్ట & క్రొత్త సంవత్సర డైరీ ఉచితము.

SATISH & CO (A.P.M) Jama Masjid, Delhi-6.

క్రీడారంగం

సుబాసింగ్‌కు, మైసూర్‌కు సైక్లింగ్ ఛాంపియన్ షిప్‌లు

బెంగుళూరు, ఏప్రిల్ 15: నేడిక్కడ కంఠీరవ స్టేడియమ్‌లో 17 వ జాతీయ సైక్లింగ్ పోటీలలో వ్యక్తి ఛాంపియన్ షిప్‌ను సుబాసింగ్ (సర్వీసెస్), స్త్రీల, బాలుర ఛాంపియన్ షిప్‌ను మైసూర్ సాధించినవి.

17 వ తేదీన రోడ్డుపై రెండు పోటీలు జరుగవలసివున్నవి. వాటితో కాని మొత్తం పోటీలో పురుషులలో ఎనిమిది పైచేయి అయినదీ తేలదు. ఇప్పటికి సర్వీసెస్, మహారాష్ట్ర ప్రథమ ద్వితీయ స్థానాలు వహించి వున్నవి.

13 రాష్ట్రాలనుంచి, రైల్వేస్, సర్వీసెస్ నుంచి మొత్తం 150 మందికిపైగా సైక్లిస్టులు ఈ పోటీలలో పాల్గొన్నారు.

18 వ ఛాంపియన్‌షిప్ పోటీలు పాటియాలాలో జరుగనున్నవి.

కంట్రాక్టర్‌కు దీర్ఘ విశ్రాంతి

18 నెలలు క్రికెట్ ఆడలేని స్థితి

లండన్, ఏప్రిల్ 14: భారత జట్టుకి తిరిగి వెళ్లగానే తిరిగి ఇంగ్లాండ్ పర్యటన చేయించుకోవలసి వున్నదని, పడిపోవడానికి చారత్రపై లోతుగా తీరుకు వేసుకొనవలసి వస్తుందని, తిరిగి క్రికెట్ ఆడడానికి కనీసం 18 నెలలు పట్టవుందని భారత క్రికెట్ జట్టు అసలు కాప్టెన్ శ్రీ కంట్రాక్టర్ నేడిక్కడ ఒక గోష్ఠిలో తెలియజేశారు.

న్యూయార్క్ నుంచి విమానంలో దీర్ఘప్రయాణంగా యిక్కడకు వచ్చిన శ్రీ కంట్రాక్టర్ బాలురకు కోలులు యిక్కడే పుంటాయి కాబట్టి భారత్ కి వాపసు వెళుతాయి లేదా ఇతర పరీక్షా శాలలకు వెడతారు.

ఫిలిప్పీన్స్‌తో ఇక భారత్ పోటీ

పర్యావైపై ఆధిక్యత

జయపూర్ ఏప్రిల్ 15: జేపీకేకే టెన్నిస్ టోర్నమెంటులో ఫైనల్సులో భారతీయులు పర్యావులను వెబ్లీ పోటీలోకూడా ఓడించి 8-0 న్యూటీలతో అధిక్యత సంపాదించి నందున ఇక ఈ ఫైనల్సులో ఫిలిప్పీన్స్‌తో పోటీచెయ్యడం ఖాయమైంది.

నేడు జరిగిన మూడవ న్యూటీలో ప్రేమ్‌జీత్ లాల్, ముఖర్జీ బయాపై, ఆత్మారీలను 6-2, 6-2 గేములతో ఓడించారు.

భారత్, ఫిలిప్పీన్స్ న్యూటి న్యూఢిల్లీలో ఏప్రిల్ 28, 29, 30 తేదీలలో జరుగనుంది.

మిరిలాలో జరిగిన ఇంగ్లాండు మెడిఫైనల్సులో ఫిలిప్పీన్స్ జపాన్‌పై 3-2 న్యూటీలతో విజయమొందింది.

డెయిరీ, డుంగ్, జాన్‌లు ఫిలిప్పీన్స్ తరుపున పోటీచేశారు.

రాష్ట్రీ చెడుగుడు పోటీలు

తెనాలిలో

తెనాలి, ఏప్రిల్ 14: తెనాలి పోలు గోడ్డులో ద్వితీయ ఆంధ్రప్రదేశ్ చెడుగుడు పోటీ పంచాయతులకు పూచిపూడి పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి ఉమా మహేశ్వరరావు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు డా॥ శ్రీ చంద్రమౌళి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆ స్వాగత సంఘం తరుపున శ్రీ రావిపాటి ఆంజనేయులు స్వాగత మొసంగగా తర్వాతలో నూతన కార్యవర్గంలో సహకమిటీ కార్యదర్శిగా పోటీ పంచాయతులు ఏటా జరుపుటకుగాను రిజర్వు చేయగాలించు ప్రయత్నములు జరుగుచున్నవన్నారు. కార్యదర్శి శ్రీ బుంటా శివరామకృష్ణయ్య వందన సమర్పణ గావించిరి. (స్వ. వి.)

లండన్, ఏప్రిల్ 13: దక్షిణ ఆఫ్రికాలో పరోక్ ఆఫ్రికా పక్షపు స్వాతంత్ర్యయోధ్యమ ఆఫ్రికాన్స్ నిరాసిస్తూ ఆఫ్రికా, తదితర బంజారు చేయబడాలని ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు నాయకులు నిన్న లండన్‌లోని దక్షిణ ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేశారు.

రంగాపురంలో

కళా వెంకట్రావురోడ్డు

అమలాపురం, ఏప్రిల్ 14: ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పక్షం ప్రధాన వక్త శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు నిన్న ఉదయం యిక్కడికి మూడు మైళ్ళ లోని రంగాపురంలో శ్రీ కళా వెంకట్రావుగారోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు సుబ్బరాజు (ఎం.ఎల్.ఎ), సి.హెచ్. గంగిరెడ్డి (ఎం. ఎల్. ఎ) మొక్కలు నాటి వనమహోత్సవం జరిపారు. ప్రారంభోత్సవస్థలానికి ప్రధాన అతిథులు రాగానే సమీపన పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సూర్యనారాయణరాజు వారికి స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు.

భీమవరపల్లి సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. కుక్కుటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ప్రార్థనానంతరం శ్రీయుతులు సుబ్బరాజు, గంగిరెడ్డి గార్లను ఆహ్వానిస్తూ పద్యాలు చదివారు. వేలానికి సేవచేసిన శ్రీ॥ శ్రీ॥ శ్రీ కళా వెంకట్రావుకు జోహారులర్పిస్తూ శ్రీయుతులు ఎం. వి. ఎస్. సుబ్బరాజు, గంగిరెడ్డి, పడింపల్లి రామభద్రయ్య, వాడ్రేవు జగన్నాథరాజు ప్రసంగించారు. శ్రీ॥ శ్రీ॥ కళా వెంకటరావు జ్ఞాపకార్థం రు 9 వేల ఖర్చుతో నిర్మించిన రోడ్డుకు వారిపేరు పెట్టవందుకు రంగాపురం గ్రామస్థులను వక్తలు మెచ్చుకున్నారు. రంగాపురం గ్రామస్థులు 1920 నుండే జాతీయోద్యమంలో పాల్గొన్నారని ప్రశంసించారు. జాతీయభావ్యస్థితికి బహుముఖముగా కృషిచేయాలని పిలుపునిస్తూ సభ ముగిసింది. శ్రీ రామరాజు వందన సమర్పణ చేశారు. శ్రీయుతులు సుబ్బరాజు, గంగిరెడ్డి గార్లకు ఎస్. మల్లికార్జునరావు, చింతలపూడిలో గ్రామపంచాయతీతరపున శ్రీ పడింపల్లి కృష్ణంరాజు శేషాలు విందు విచ్చారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7; అంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6; రా: 9]

బుధవారం, ఏప్రిల్ 18

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6 35 భక్తి రంజని: శ్రీ కా మా యణ మౌర్లి శ్రీ రఘువీర గద్యం 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగధైరవి 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం కిరీన్‌భట్టాడ్ జాతీయ 1-30 ఎస్. ఎస్. రతి 5 జంగర్: భజాన్ 2-00 బి బలె 2-10 ఉ. వా. 2-20 బి బలె 2-30 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమము 7-15 అజాన్ ప్రజాన్ కన్నడ హిందీకృతి ప్రసంగ: 7-30 శ్రోతలుకోరిన పాటలు 8-00 డబ్బు: డబ్బు: డబ్బు: జాతీయ 8-30 తెలుగు సినిమా 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ రిలే 9.50 సుగమ సంగీతం 10-00 అఖిల భారత రూపక కార్యక్రమము 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ బలె 7-45 ప్రసార సమాప్తి 8-00 ఎ బలె 8-45 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12.30 ఎ బలె 2-00 టి ఎస్ చంద్రశేఖరన్: వేణువు 2.30 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ బలె 8-15 సంగీత రూపకంతండి పాటలు శిష్టరుండరి 9-30 ఎ బలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని (హైదరాబాదునుండి రిలే) 6-55 ప్రసార విశేషాలు 7-15 సంగీత శిక్షణ 7-30 హైదరాబాదు బలె 8-15 హిం. వా. 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము నూతన పరిశ్రమ స్థల నిర్ణయం ప్రసంగం 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 మత్స్యకుల ఇతర ప్రాంత సంగీతము (సహరామ్) 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బొమ్మరిల్లు పాటలు ఏడిద రామేశ్వరరావు 7-45 లలిత సంగీతము టి. వి. సుబ్బలక్ష్మి 8-00 జాతీయ (హైదరాబాద్ నుండి రిలే) 8 40 ఆకాశవాణి వాద్యబృందం 9-15 లలిత సంగీతము వి. వి. సుబ్బలక్ష్మి 9 45 ఎస్. కృష్ణస్వామి గోటువాద్యం 10-00 అఖిల భారత రూపక కార్యక్రమము 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

ఉ॥ 6-45 సుంకర నాదం, 6-50 తుది ప్పాడలి గళ, 7-00 వాద్య సంగీతం, 7-10 నేటి కార్యక్రమ వివరణ, 7-15 శ. వా. 7-30 మధుర మణి అయ్యర్, 8-00 మధుర గీతం, 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 1 00 పెణులకం స్త్రీలకు (తిరుచ్చినుండి రిలే), 1-30 గాన సుధ, 1-40 హిం. వా. 1-50 గీతమంజరి, 2-00 శ. వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 శ్రీ. లక్ష్మి: వీణ, 6-05 ప్రాంతీయ కెయిదిగళ్, 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే), 7-15 శ. వా. 7-30 ప్రశ్నోత్తర కార్యక్రమము, 7-45 రాధుకాలం: తమిళ జాతీయ (తిరుచ్చినుండి రిలే), 8-00 మన్నార్‌గుడి ఎస్. బాగరాజన్, 8-30 గురువాయూర్ పొన్నమ్మాళ్, 9-00 భక్తి సంగీతం: వి. సోమసుందరం, 9-30 వీణాసంభాషణం: కారికర్తా కాలక్షేపము. 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 49.80 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ బలె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ బలె 8-15 ప్రసార సమాప్తి.

(211.8, 41.82 మీటర్లు)

మ॥ 12. కార్మికుల కార్యక్రమము 12-30 ప్రసారసమాప్తి. 1. కదంబం 1-40 గీతమంజరి 2. మధురగీతం 2 10 ప్రసార సమాప్తి.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5 50 సాంఘిక ప్రకటనలు 6-05 ఎ బలె 6-15 కార్యక్రమ వివరణ 6-20 కదంబం 7-15 బృందగానం 7-30 సంగీతమాల 7-45 జాతీయ సమైక్యత విద్యా విధానము ప్రసంగము 8. డబ్బు! డబ్బు! డబ్బు! హిం. వా. 8-30 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, ఏప్రిల్ 16: శ్రీ కొత్తూరు పీరయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. నవ్వుబియ్యం	75/95
2. దొడ్డుబియ్యం	54/55
3 అక్కులబియ్యం	57/60
4. నంబరు 19 బియ్యం	57/60
5. గొట్టబియ్యం	50/51
6. నెం. 24 బియ్యం	65/67
7. ఎస్. ఇ. కే బియ్యం	63/64
8. కుసుమ బియ్యం	60/62
9. కె. 12 బియ్యం	61/61
10 ధిరి లోగలు బియ్యం	60/61
11. తెల్ల జొన్నలు	44/46
12 పాప్తి జొన్నలు	36/38
13 పచ్చ జొన్నలు	36/37.40
14 సమవు	123/130
15 కందులు.	42/45 25
16 ఎర్ర కందులు	36/39 90
17 పెసలు.	30/52
18 మినుములు	66/72.75
19. అంకెలు	
20 తమగలు	42/43.25
21. ఉలవలు	27.00
22. తిల్లము	36/40
23. నిరి.	135/190
24. వింతపండు	57/100
25. ఉత్తగడ	6.50/10
26. గోధుమలు	55/64
27 ఎర్రగోధుమలు	49/53
28. మక్కా గోధుమలు	53/57
29 కుసుమలు.	50/53 25
30 నువ్వులు	115/128.50
31. జాతి వెలుగు: విత్తనం	82 50
32 జాతి నువ్వు పెద్దది	105 00
33. ఆముదాలు	63/64
34. పత్తి గింజలు	30/35 50
35. పూవు	18 62
36. పెద్ద కందినవ్వు	59/61
37. చిన్న కందినవ్వు	51/52
38 పెసరనవ్వు	90/94
39 తమగ నవ్వు	69/70
40. పీచు తమగ నవ్వు	50/54
41. మినుపనవ్వు	56/57
42. అంక నవ్వు.	45/46
43. ధనియాలు	65/70
44. జీలకర్ర	

బంగారు మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 16: సముద్రాల రామవులుగారి వంద్యయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధి యూనిట్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	123.00
2. తోళా పిచ్చు	123.25
3. బంగారు	98 00
4. వెండి (1 కిలోగ్రాం ధర)	223.00
5. వెండి (10 గ్రాముల ధర)	2.25

బొంబాయి మార్కెటు

బొంబాయి, ఏప్రిల్ 16:

వెండి రేటు	రు. 221.70
బంగారం రేటు	రు 122.00
పసిడి	రు. 97.00

మద్రాసు

మద్రాసు, ఏప్రిల్ 16:

పసిడి (8 గ్రాములు)	రు. 98 50
స్వచ్ఛమైన బంగారం (10 గ్రాములు)	రు. 124 65
మూసి బంగారం (10 గ్రాములు)	రు. 122.50
వెండి దిమ్మెలు రేటు (1 కిలో గ్రాం)	రు. 225.00
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.30

వేరుశెనగ నూనె (100 కిలోగ్రాం)

మద్రాసు గిడంగివద్ద చిల్లరగా విక్రయించే 3 యస్. యం. ఏ. రేటు రు. 181.65

100 కిలోగ్రాం

తిరుపూరు రు. 153.00

80 కిలోగ్రాం

వేరుశెనగ గింజలు (వేరుకరంపలు)

మద్రాసు	74/75
(Bold)	71

(16.5 కిలోగ్రాం)

స్పిన్ యం. యస్.	రు. 42—50
అరోన్	రు. 41—25
రాజా	రు. 41—25

దక్కన్

100 కి. గ్రాముల బస్తా రు.

పాత 112—50 నుం 113—00

బాటా (హైదరాబాదు నుండి రిలే) 8-30 ఎ బలె 9-15 శుభాసులో యీ వారము 9-25 వాద్యసంగీతం 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసారసమాప్తి.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 15.

Applications are invited for undermentioned posts from Indian citizens and persons of Indian origin migrated from Pakistan with intention of permanently settling in India, subjects of Nepal Sikkim or State or Pondicherry, and persons domiciled in Goa, Daman & Diu. Age limits relaxable for Govt servants except where otherwise specified. Upper age limits relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates No relaxation for others, save in exceptional circumstances and will in no case be relaxed beyond three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified Particulars and application forms obtainable from Secretary Union Public Service Commission Post Box No 186 New Delhi Request for forms must specify name of post and should be accompanied by self-addressed unstamped envelope for each post at least of size 9" x 4" indicating thereon name of posts for which forms are required, Closing date for receipt of application with treasury receipt or crossed Indian Postal Oder for Rs. 7.50 nP (1 87 nP for Scheduled Castes and Scheduled Tribes) the 14th May 1962 (28th May, 1962 for applicants from abroad) Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy If required candidates must appear for personal interview

[illegible] Research Officers, Central Marine Fisheries Research Institute, Mandapam Camp. Posts permanent. Posts reserved for Scheduled Castes/Tribes candidates, who Alone need apply Pay. Rs. 350 — 25—500—30—590—EB — 30 — 800 — EB—30—830—35—900 Higher initial pay to specially qualified and experienced candidates Age: Between 21 & 35 years. Qualifications. Essential For one post (i) Master's or equivalent Honours degree of recognised university in Zoology (ii) About two years' research and practical experience in Fishery Biology work For two posts: (i) Master's or equivalent Honours degree in Botany of recognised university. (ii) About two years' research and practical experience in Marine Biology work

2. Entomologist (Seed Testing), Indian Agricultural Research Institute, Ministry of Food & Agriculture (Department of Agriculture). Post temporary, but likely to continue. Pay Rs. 400—40—800—50—950 Higher initial pay to specially qualified and experienced candidate Age 40 years & below Qualifications. Essential (i) Master's degree in Zoology or Agriculture with specialisation in Entomology, or in Entomology or Associateship of I A R I in Entomology (ii) About three years research experience in Agriculture Entomology as evidenced by published papers.

3. Research Officer-in-charge, Indian Council of Agricultural Research, Ministry of Food & Agriculture (Department of Agriculture). Post temporary, but likely to become permanent Pay. Rs. 700 — 40 — 1100 — 50|2 — 1250 (Pay of a State Government servant, if selected, can be fixed on 20% deputation terms, if desired). Higher initial pay to specially qualified and experienced candidate Age. 45 years & below for all including Govt. servants. Qualifications. Essential (i) Degree in Agriculture or Degree/Diploma in Veterinary Science of recognised university/institution. (ii) Post-graduate training in Animal Husbandry (iii) About five years experience of research and/or practical experience of sheep breeding

4. Field Officer, Indian Council of Agricultural Research. Post is for the Research side of the Council. Post temporary, but likely to continue Pay: Rs 350 — 25 —500 —30 — 590 — EB — 30—800—EB—30 — 830 — 35 — 900 Age: 45 years & below Qualifications Essential. (i) Degree or Diploma in Dairying or Animal Husbandry or Agriculture with specialisation in Dairying and Animal Husbandry, of recognised university/institution. (ii) About three years field experience in, & responsible capacity in conducting surveys in Animal Husbandry or Dairying in rural and urban areas.

5 Thirty-nine Professional Assistants in the India Meteorological Department. Posts temporary but likely to become permanent. 18 posts for Scheduled Castes and 7 for Scheduled Tribes candidates reserved if such suitable candidates are available otherwise all posts treated unreserved. Pay: Rs 325 — 15 — 475 — EB—20—575 Higher initial pay to specially qualified and experienced candidates Age: 25 years & below Qualifications Essential: At least second class Master's or equivalent Honours degree or First Class Honours degree in Physics or Applied Physics or Physical Chemistry or Mathematics or Satistics or Meteorology or Geophysics or at least second class Bachelor's degree in Mechanical or Electrical Engineering or equivalent Note: A candidate with Physical Chemistry or Mathematics in M A/M.Sc. should have passed B A/B Sc exam. with Physics as one of the subjects of study

6 Deputy Statistical Officer, Statistical Bureau, Manipur Administration, Imphal Post temporary but likely to continue Pay. Rs 175 — 175 — 200 (con) 15 275—EB — 15 — 350 — EB—20—450—25—500 Higher initial pay to specially qualified and experienced candidate Age 30 years & below. Qualifications. Essential (i) Bachelor's degree of a recognised university and about five years' experience of statistical work in a Govt. office or any recognised university OR Master's or equivalent Honours degree in Statistics/Mathematics/Economics with Statistics of a recognised university, and about two years' experience of Statistical work in a Government office or any recognised institution (ii) Knowledge of Manipuri

7 Senior Scientific Officer, Grade I, Research & Development Organisation, Ministry of Defence. Post temporary, but likely to become permanent. Post reserved for Scheduled Castes candidate, if such suitable candidate available, otherwise treated as unreserved. Pay Rs 325 — 15—475—EB—20—575 Higher initial pay to specially qualified and experienced candidate Age 35 Years & below Qualifications Essential: (i) A licentiate in printing technology or a graduate from a recognised university (ii) About three years' practical experience in a press of repute and good acquaintance with production of all types of books, magazines folders etc and particularly those of high artistic merit.

8 One Chief Psychologist, Research & Development Organisation, Ministry of Defence Post temporary but likely to be retained on permanent basis Post reserved for Scheduled Tribes candidate, if no such suitable candidate available, will be treated as unreserved Pay: Rs. — 1300 — 60 — 1600 (Pay Scale likely to be revised to Rs. 1600—100—1900) Higher initial pay to specially qualified and experienced candidate Age: Preferably below 50 years Qualifications Essential (i) Doctorate in Psychology from a recognised University or equivalent qualification. (ii) Research experience of high order over fairly long period including about five years' experience of planning and guiding research in the field of psychology

10 One Professor in Mechanical Engineering, College of Military Engineering, Kirkee, Ministry of Defence. Post temporary but likely to continue for an indefinite period Post reserved for Scheduled Castes candidate if no such suitable candidate available it will be treated as unreserved Pay Rs 1100—50—1400. Higher initial pay to specially qualified and experienced candidate [illegible]. Preferably below 35 years. Qualifications Essential (i) At least second class degree in Mechanical Engineering of a recognised University or equivalent (ii) About ten years' practical experience as Mechanical Engineer, including teaching experience

11. Three Senior Physical Assistants in the Government Test House, Directorate General of Supplies and Disposals. Posts temporary but likely to become permanent. Posts reserved for Scheduled Tribes candidates if such suitable candidates are available failing which treated as reserved for Scheduled Castes candidates if such suitable candidates are available otherwise treated unreserved Pay: Rs. 325—15—475—EB—20—575 Higher initial pay to specially qualified and experienced candidates Age 30 years & below Qualifications -Essential: (i) M Sc or M Sc. (Tech.) degree in Radiophysics and Electronics or degree or its equivalent in Electrical Communication Engineering for one post, Degree or its equivalent in Textile Technology for 2nd post, and M Sc degree in Applied Physics or in Ceramic Technology or equivalent qualification for the third post. (ii) Specialised training in testing of radio receivers and components for one post, High Polymeric materials like textiles, rubber, plastics, etc for 2nd post and refractory materials for the 3rd post. (iii) About three years' experience in Radio or relevant Technical Testing Laboratories or works of repute

12 Two Assistant Mechanical Advisers in the Department of Food, Ministry of Food and Agriculture Posts temporary but likely to continue Pay Rs 400—400—450—30—670—EB—35—950 Higher initial pay to specially qualified and experienced candidates Age 40 years & below Qualifications -Essential (i) Master's degree in Organic Chemistry, Food Technology or Bio-Chemistry or equivalent (ii) About two years' research or practical experience in (i) food processing or food technology, and/or (ii) the field of nutrition and applied nutrition

13 One Junior Scientific Officer for Armed Forces Medical Service Depot, Poona

మద్రాసు - కామధేను - రాక్సీలో
మీ కుటుంబముతో నేడే చూడండి
శక్తి అంభరీషన్ (తమిళం)
భూతి సూపర్ సినీయా రంగు చిత్రము
రోజు 3 ఆటలు

మీ
సేవింగ్స్ బ్యాంక్
కాతాలమీద
సాలుకు 3%
చక్రవడ్డీని
సంపాదించండి

ది బ్యాంక్
ఆఫ్ ఇండియా
లిమిటెడ్
వృద్ధి కన్సల్టెంట్, జనరల్ మేనేజర్

ఇచ్చట
మీకు సాలుకు
100 చెక్కులు
లభించును. ముందుగా
తెలుపనక్కర్లేకుండా
ఎప్పుడైనా, ఎంత.
మొత్తమునైనా మీరు
తీసుకోవచ్చును.

B/C/102 TE

ఆరోగ్యము
మరియు
ఉత్సాహమునకు
హేమో-
డ్రాక్సో
మాల్ట్!

హేమో-డ్రాక్సో మాల్ట్ శక్తి
నిచ్చే తనిజ లవణములు కలవు.
అవి రక్తవర్ధకమైనవి కనుక
పరమాణు పటుత్వమును యిస్తాయి.
దీని కాలముగా వాడవలుతున్న
హేమో-డ్రాక్సో మాల్ట్ మిమ్మల్ని
శక్తితో ఉత్సాహములతో ఉండేలా
ఉంచుటలో సహకరిస్తుంది.

HA 66-472A TEL

సోషలిస్టు శక్తుల సమైక్యతకు ఆహ్వానం

ఎక్కడున్నదో అర్థం కావడంలేదని సోషలిస్టుపార్టీ అధ్యక్షుని వెల్లడి

లక్నో, ఏప్రిల్ 14. దేశంలోని సమస్త సోషలిస్టు శక్తుల సమైక్యతకు తాము గట్టిగా బలపరచగలమని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రామ్ మనోహర్ లోహియా నేడిక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.

"దేశమ అధికరణకే ధ్యేయం కాకపోతే, దేశంలోని సోషలిస్టు శక్తుల సమైక్యతకు అవరోధంగా ఉన్న వివిధ పార్టీలలోని లోటు పాట్లను వివరిస్తున్నాను అంతే. ప్రజాసోషలిస్టు పార్టీలోని కొందరు నాయకులు, అధిక సంఖ్యాక సభ్యులు సోషలిస్టు పార్టీ విధాన కార్యక్రమాల కాలోచిస్తున్నారు. అసలు అడ్డంకి ఎక్కడ ఉందో నాకు తెలియదు" అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుల అంతర్జాతీయ విధానాలతోనూ, సీనియ నియంతృత్వ ధోరణులు ఎడల వారికుగల విశ్వాసంతోనూ, తాము ఏకీభవించలేమని శ్రీ నారాయణ్ అన్నారు.

జనసంఘం మీద వ్యతిరేకతనుంచి, దాని అర్థిక విధానాలు అభివృద్ధి కరంకాకపోవడం, జనసంఘం ఫాసిస్టు ధోరణి అవలంబిస్తున్నదని ఆయన అన్నారు.

"రాజకీయ పక్షాలు విస్తృతాత్మకాలై జాతీయ ప్రజాస్వామ్య దృక్పథం కలిగి ఉండి, వ్యక్తి స్వేచ్ఛలో విశ్వాసంకలిగి నామపతి దృక్పథంపై పెంపు రూపగలవైతే అని సమైక్యం కావచ్చు" అని శ్రీ నారాయణ్ అన్నారు. "ఆ తెరువాతి సోషలిస్టు పార్టీ కార్యక్రమ విధానాలను రూపొందించవచ్చు" అని ఆయన అన్నారు. ఎన్నికల అనంతరం తాము అనేక రాష్ట్రాలలో పర్యటించామనీ, ప్రతిచోటా ఉన్న ప్రజాసోషలిస్టులు సోషలిస్టు పార్టీ కార్యక్రమ విధానాలతో అంగీకరిస్తున్నారనీ ఆయన అన్నారు.

పార్టీలలోని ముఖ్యులు, సాధారణ సభ్యులు అందరూ సమాజవాదమే సమైక్యతివిషయం నిర్ణయించాలనే ప్రతిపాదనతో తాము అంగీకరించలేమనీ, అది నిజమైన పరిష్కార మార్గం కాకపోవటమే అందుకు కారణమనీ ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక

అధిష్ఠానవర్గం ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14. ఆంధ్రా, బీహార్, రాజస్థాన్, పంజాబ్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాలు తమకిక కొత్త ప్రదేశ్ అధ్యక్షులను ఎన్నుకోవలసిందిగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆదేశించింది. ఈ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు ఆయా రాష్ట్రాల మంత్రివర్గంలో ప్రవేశం పొందినందువ యీ అవసరం కలిగింది.

బిహార్ ప్రదేశ్ కాంగ్రెసు కాయకులుగావుంటే పార్లమెంటులో యొక్కి కేవలం మాత్రం పనిచేస్తే వ్యవస్థీకరణ ఎన్నికలవరకూ ఆపదవుల్లో ఉండవచ్చునని అధిష్ఠానవర్గం ఆదేశించింది.

సవరణ

ముద్రాసు, ఏప్రిల్ 16. 12వ తేదీ పత్రికలో "జాతీయ పెరుగుతున్న పన్నులభారం ప్రగడ కోటయ్య ప్రకటన" అని పడినది. ఆ ప్రకటన చేసినది శ్రీ ప్రగడ కోటయ్యకాదు, శ్రీ జి. కోటయ్య అని గమనించగలరు. సంపాదకుడు.

పార్లమెంటులో జనసంఘ్ వర్గం

నాయకులుగా వాజ్‌పేయీ త్రివేదీల ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15, కొత్త లోక్ సభ రేపు ప్రథమంగా సమావేశం కానున్న సందర్భంలో పార్లమెంటులోని జనసంఘ వర్గం నేడిక్కడ సమావేశమై శ్రీ ఏ. బి. వాజ్‌పేయీని నాయకునిగా ఎన్నుకున్నది. శ్రీ వాజ్‌పేయీ రాజ్యసభ సభ్యుడు.

లోక్ సభలో పార్టీ నాయకుడుగా శ్రీ యు. యస్. త్రివేదీ, ఉపనాయకుడుగా శ్రీ బ్రిజ్ రాజ్ సింగ్ ఎన్నికైనారు. శ్రీ బ్రజ్‌రాజ్ సింగ్ పార్టీ సచేతకుడుగా ఈ సమావేశం ఎన్నుకున్నది.

జనసంఘ్ బలానికి లోక్ సభలో 14 మంది, రాజ్యసభలో యిద్దరు సభ్యులున్నారు.

3 16 తేదీలలో 114-వ జయంతి ఉత్సవాలు జరుగుతున్న శ్రీ వేమన వీరబ్రహ్మంగారు.

ముద్రాసులో నటీనటుశిక్షణశాల

ముద్రాసు, ఏప్రిల్ 15 : నటనయందు ఆసక్తిగలవారు యువతీ యువకులకు శిక్షణనిచ్చి వారిచిత్రపరిశ్రమలో పరిచయంచేసే ఉద్దేశ్యముతో ఇంటర్నేషనల్ ఫిలింక్లబ్ ఆధ్వర్యాన ఏర్పాటవుతున్న "శిక్షణశాల" ఈ 16వ తేదీన ముద్రాసు అగ్రికమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రారంభోత్సవం చేస్తారు.

150 మూస్తున్న ఉల్లాస్ భవనం (ముద్రాసు-3) లో జరిగే యీ పథకం ముద్రాసు సంగీతకాలక సంఘం కార్యదర్శి శ్రీ ఇ. కృష్ణయ్యగారి అధ్యక్షతన నిర్వహిస్తారు. సినీనటి శ్రీమతి పద్మిని ఈ సభలో "సినిమాలో నటన అన్న విషయంపై ప్రసంగిస్తారు.

ఉపాధ్యాయులకు కొత్త స్కేళ్లు

మరో రు. 5 మంజూరు చేయాలని శాసనమండలి సభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 15: కొత్త స్కేళ్లలో తమ జీతాలను నిర్ణయించేటప్పుడు అయిదు రూపాయలు గానీ లేదా ఒక ఇంక్రిమెంటుగానీ (ఏది ఎక్కువైతే అది) యివ్వవలసినదిగా ఉపాధ్యాయులు, తదితర ఉద్యోగులు కోరిన మేరకు కొత్త స్కేళ్లను మంజూరు చేయటం ప్రభుత్వం బట్టదాఖలు చేసినందుకు శాసనసభ్యులు వి. వి. రాఘవాచారి, టి.వి. సుబ్బారావు, యస్. రామకృష్ణయ్య, వి. శ్రీరామమూర్తి (పరంతా ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాపవమండలి సభ్యులు.) విచారం ప్రకటించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిశీలిస్తూ కృష్ణాజిల్లాలో తమ పర్యటనను ముగించిన మీదట వీరు సమష్టిగా ఒక ప్రకటనచేస్తూ యింకా యీ విధంగా పేర్కొన్నారు. "మేము యిటీవల కృష్ణాజిల్లాలో పర్యటించినప్పుడు ఉపాధ్యాయులు తదితర ఉద్యోగులు యీ అంశంపై ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వివక్షాపూర్వక వైఖరిపట్ల ఎంతో ఆందోళన చెందుతున్నట్లు కనిపించింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్వయంగా కోర్యం కల్పించుకొని యీదిగువ అంశాలపై త్వరలో ఒక ప్రకటన చేయగలరని మేము మనఃపూర్వకంగా ఆశిస్తున్నాము.

1. కొత్తస్కేళ్లలో ప్రతి ఉద్యోగికి అయిదు రూపాయలు గానీ, లేదా ఒక ఇంక్రిమెంటుగానీ (ఏది ఎక్కువైతే అది) లభించేటట్లు జీతాలను నిర్ణయించటం, 2 గత పంచవత్సరం జీతపు న్యాయం పెరిగినదాన్నిబట్టి అందరికీ సమానం అయిదు రూపాయలు అదనపు కరువుబత్తెంగా మంజూరు చేయటం, 3 ఏకీకరణ పథకం కిందకు రాని తెలంగాణా జీతాల స్కేళ్లకు కొత్త జీతాల స్కేళ్లను రూపొందించటం.

నవ్యసాహితీ సమితి నూతన కార్యవర్గం

హైదరాబాదు, ఏప్రిల్ 15. నవ్యసాహితీ సమితి 1962-63 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. శ్రీ పోరుమాడి పాంబశివరావు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ కాశీరధి, కుమారి ఉన్నవ విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ టి. ఎ. భద్రిరావు, కార్యదర్శిగా శ్రీ ఎ. పాంబశివరావు, కోశాధికారిగా శ్రీ వి. ఎస్ ఆర్. శర్మ ఎన్నికయ్యారు. సమితి పత్రికా సంపాదకులుగా శ్రీ చంద్రమౌళి నియమితులయ్యారు

సాహిత్య, కాటక సంఘాలు కూడా ఎన్నికయ్యాయి.

భద్రాద్రి రామునికి ప్రభుత్వం బకాయి

ఉత్తరప్రత్యుత్తరాలతో కాలహరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయానికి ప్రభుత్వము వారు ఏటా ఇచ్చే నిధులు మూడేళ్ళుగా బకాయిలుపడి పున్నదనిఆంధ్రపత్రిక ఆదివారం రాష్ట్ర దేవాలయంలో తూకాలకు సంబంధించిన ఏర్పాటు కలిగించాలని శ్రీ సీతారాములకు వారి పేదపిలలకు ఇంకా లక్ష్మీప్రసన్నత కుటుంబ ఇంతవరకు దూరమయినట్లే వుండిపోయిందని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది.

రాష్ట్రప్రభుత్వము ఏటా భద్రాచల సీతారాముల దేవాలయానికి ఇవ్వవలసిన నిధులకు 1959 సంవత్సరము నవంబరు నుంచి 1961 డిసెంబరు వరకు రు 41,149-9 లు బకాయిపడింది. మిగతా మూడేండ్లూ మాత్రమే ఇవ్వవలసిన మొత్తము 4170 రూపాయలు కలుపుకుంటే 1962 మార్చివరకు పెరుగుతూ నిత్యార్థ పేద్యాలకు, అర్చకులు, ఉద్యోగులు, పేద కుటుంబాలకు ప్రభుత్వము 40 మూటాలకు ఇవ్వవలసిన బకాయిలు రు 45,389-9 వరకు పెరుగుతూ వచ్చినట్లు తేలుతోంది. దేవాలయం అతిప్రాచీనమైనదనీ, దీనిపూజ పునరుద్ధరణ గతేమలోకన్న మేలుగా చేయాలనీ 1958 నుంచి తెలంగాణా దేవాదాయశాఖ డైరెక్టరు నుంచి ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ కమిషనర్ కు ప్రభుత్వము వస్తుగించారు. కాని ఆనాటినుంచి ఈ బాకీ వరకు పెరుగుతూ ఏటా ప్రభుత్వము ఇచ్చే మామూలు విరాళాలే మట్టుకు భద్రాచల సీతారాముల పూజలు రామదేవపేదల జీవితం కష్టమైపోయి అన్నవరం శ్రీ వర్తిదారాయణస్వామి అప్పుఇచ్చి ఆదుకున్నారు.

భద్రాచలరామునికి ప్రభుత్వము ఇవ్వవలసిన విరాళము బకాయి పడిందని ఆంధ్రపత్రిక ద్వారా తెలుసుకున్న పూర్వ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వెంటనే బకాయిలు చెల్లించవలసిందిగా ఉద్యోగులకు పుత్తర్వు చేశారు. వారి పుత్తర్వు సమర్పించి పచిబాలయంనుంచి ఖమ్మంజిల్లా ప్రభుత్వ కోశాధికారికి ఒక శాఖీయ ఈ సంవత్సరము మార్చి ఆఖరువారంలో చెల్లించటం తెలుస్తున్నది. ఆంధ్ర ప్రదేశ్ ఆలయం వెంటనే జరగక భద్రాచల దేవాలయ మామూలు విరాళ పుత్తర్వు కనిపించడమేలేదన్న వార్తమనుగూర్చి సమాచారము అడిగారు. వాన్ని ఖమ్మం జిల్లా ప్రభుత్వ కోశాధికారి వృద్ధికి ప్రభుత్వము తెచ్చింది 1958 డిసెంబరు నుంచి 1961 డిసెంబరువరకూ దేవుడికి ప్రభుత్వము ఇవ్వవలుంటే విరాళాలు రు. 41,149-9లు వరకు బకాయిలుగా పేరుకొని పోయినవని, అందువల్ల దేవాలయంలోని దేవతామూర్తుల పూజలు వడక, నిత్యంది జీతభత్యాలు గడబడము కష్టమైందనీ ప్రభుత్వ దృష్టికి తేబడిందనీ ఆ లేఖలో ఉదహరించబడింది ఆలాంటింటు జరగక పోతే సమాచారాన్ని జిల్లా కోశాధికారి ఇచ్చి దేవాలయానికి పేరుకొన్న బకాయిలన్నీ వెంటనే చెల్లించాలనీ, మార్చి ఆఖరువారంలో ఖమ్మంజిల్లా ప్రభుత్వ కోశాధికారికి పుత్తర్వు చేసినట్లు తేలుస్తోంది

దానికి ఆయన జవాబు కోశాధికారిగా ప్రభుత్వానికి సమాధానమిస్తూ ఆ పుత్తర్వు లభించలేదని, తమ దగ్గర లభించే ఎత్తు లేదని దేవాలయ ఉద్యోగి ప్రతిసారి పంపించే బిల్లుపైన తెలవారీ విరాళాలు ఇవ్వవలసి వుంటుందని వ్రాసినట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన పంగకలు కొన్ని ఇలా వున్నవి. "భద్రాచల శ్రీ సీతారాము స్వామివారి నిత్యార్చనలకు పేద్యాలకు ఏటా ప్రభుత్వము కొంత ద్రవ్యాన్ని కేటాయించినందున 1-6-1916 ఫసలీన ఆలాంటింటు జరగలు బాకీ చేసిన 840 పి. పి. పుత్తర్వు, వరంగల్లు జిల్లా నుంచి ఖమ్మం జిల్లా పి పోయి ఖమ్మం జిల్లా 1956 లో ప్రత్యేక ప్రభుత్వకోశము ఏర్పడ్డాక జరిపేయబడలేదు ఖమ్మం జిల్లా కలెక్టరు కార్యాలయంలో విచారించగా 1958 నవంబరు 30 తేదీవరకు ప్రతినెలా శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానములోని పూజలకు, జీతాలకు ఖర్చుపెడుతున్న నెలవారీ రు 1890.86 లు దేవస్థానము వారు సమర్పిస్తున్న బిల్లులపైన జరుగుతోందికాని 840 నంబరు పుత్తర్వు మనుపరించి కాదు. అవసరం కాకపోతే పుత్తర్వుమీ దగ్గర వున్నదా అని ఖమ్మం కలెక్టరు వరంగల్లు కలెక్టరును అడుగగా ఆయన 1958 జూలైలో దేవుడిపక్షాన ఇవ్వవలసిన బిల్లులపైన విరాళము ఇవ్వబడుతోందనీ చెప్పినట్లు తెలుస్తోంది. వరంగల్లునుంచి ఖమ్మం విడిపోయేముందు వరంగల్లు కలెక్టరు కార్యాలయంలోనే జిల్లా కోశాధికారి కార్యాలయంలోనే పుత్తర్వుపోయి వుంటాయని ఖమ్మంజిల్లా కోశాధికారి అభిప్రాయపడుతున్నాడట. అందువలన ఆ పుత్తర్వు లభ్యపడదని ఆయన వ్రాశారు. వరంగల్లుజిల్లా కార్యాలయంలో కూడా అదిలేదని అది ఆలాంటింటు జరగలే కార్యాలయంలోనే వుండాలని వరంగల్లు కలెక్టరు కచేరీ అభిప్రాయపడుతోందంటున్నారు.

ఈ పరిస్థితులలో ప్రభుత్వము ఈ బాకీకు సంబంధించిన కార్యవర్తీ, ఆలాంటింటు జరగలే, ఖమ్మం వరంగల్లు జిల్లాకలెక్టరు, ప్రభుత్వ జిల్లా కోశాధికారులు సమాలోచన చేయడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తే వలలేమూలాలుగా తేలని ఈ సమస్య 40 నిమిషాల్లో తేలిపోయి శ్రీ సీతారాములకు నిత్యార్చనలకు ఇచ్చే విరాళము బకాయిల సమస్య తేలిపోగలదని భక్తులు ఆశిస్తున్నారు. ఇప్పటికైనా అనంతరము నడిచే పుత్తర్వు ప్రత్యుత్తరాలు కట్టిపెట్టి ఇందుకు సంబంధించిన మంత్రిగారుగాని, ఆర్థిక శాఖామంత్రిగానీ ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి దేవుడికి ఇవ్వవలసిన బకాయిలన్నీ సయోపైపలు దేశేలాలంటనే చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

కాశ్మీర్‌పై 27న భద్రతామండలి చర్చ

భారత్‌కు వర్తమానం

విశ్వరాజ్యసమితి, ఏప్రిల్ 18: కాశ్మీరుపై భద్రతామండలి ఈనెల 27న చర్చ జరుపుతుందని భారత దేశానికి తెలియజేయబడినట్లు భారత ప్రతినిధి వర్గం గతరాత్రి వెల్లడించింది. ఈ పాత కేసుగా మళ్లీ ప్రస్తావించడంవల్ల తమకు ఒరిగేది ఏమీలేకపోయినా భారత్‌పై అపవాదులు వేయడానికే పాకిస్తాన్ తహతహలాడుతున్నదని లాంఛనార్థాల వాదన సూచించారు.

కాశ్మీరుపై ఇప్పటివరకు భద్రతామండలి సమావేశాలు 99 జరిగాయని సమితి ఒకపత్రంలో పేర్కొన్నది. వేరు సమావేశాలు జరిగినా, పరిస్థితిలో మార్పేమీ వుండబోదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

అప్పీలులో స్పెషల్ జడ్జి విధించినశిక్షరద్దు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి తీర్పు

హైదరాబాద్ ఏప్రిల్ 15 జాతీయ రోడ్ రవాణాకార్యాలయం సంబంధించిన పెడ్‌టర్నర్ కార్యాలయం సమాచారాయ్. సూర్యనారాయణ బాబులు చేసిన క్రిమినల్ అప్పీలులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర శాస్త్రి నిన్న తీర్పు చెప్పుతూ కీలేందరాబాద్ యస్. పి. ఇ. అధికారులకు స్పెషల్ జడ్జి అతనికి విధించిన శిక్షను త్రోసి పుచ్చారు. సూర్యనారాయణ, యం. వెంకటేశ్వర్లు అనే ఇద్దరు కార్యాలయ ఉద్యోగులు పెలవు మంజూరు కాకపోవటంలో తోడ్పడినందుకుగాను 1959 డిసెంబర్ 19వ తేదీ నుంచి 10 రూపాయల లంచం తీసుకున్నట్లు ప్రాసిక్యూషన్ కాకు ఆరోపించారు.

ఈ పద్దనుంచి చేబదులుగా తీసుకున్న మొత్తాన్ని తీర్చి వేయటానికి వెంకటేశ్వర్లు తనకాజేయ్యి చెల్లించాడని అంతేగాని లంచంగా తన మొత్తాన్ని గ్రహించలేదని నిందితుడు వాదించాడు.

ఈ అభియోగాన్ని విచారించిన కీలేందరాబాద్ స్పెషల్ జడ్జి ముద్దాయి కాదన్నారు. తోటివారి భాంతిశిక్షాస్మృతి లోని 161 వ సెక్షన్ క్రింద అతనికి అరుదూపాల కనిపించి రు 50 జరిమానా విధించారు.

దీనిపై నిందితుడు హైకోర్టులో యీ అప్పీలు కాకులు చేశారు.

ప్రాసిక్యూషన్ తరఫు సాక్ష్యంలో పేర్కొన్న బడిన పరిస్థితులనుబట్టి నేరం జరిగిందని నిర్ణయించలేదని న్యాయమూర్తి తన తీర్పులో తెలియజేశారు. కాకు యిచ్చిన ఋణాన్ని తిరిగి కాబట్టటానికి కాకు తన్ను తీసుకున్నాడన్న ముద్దాయి కథనం న్యాయమైనదిగా కనిపిస్తున్నదన్నారు.

న్యాయమూర్తి తీర్పు ఫలితంగా ముద్దాయికి విధించబడిన శిక్ష త్రోసివేయబడింది. ముద్దాయి కాలాన్నాకాలి తీసుకుపోవడానికి అతనికి బాకీపడి అతనికి అదేరోజు అతనికి పడ్డ నుంచి తీసుకున్న ఆ 10 రూపాయలను కూడా తిరిగి యిచ్చి వేయవలసినదిగా న్యాయమూర్తి ఉత్తర్వు చేశారు.

అప్పీలు కాగుని తరఫున న్యాయవాదులు శ్రీయుతులు ఆడిలి కాశీనాథం, యం. యస్. కె. శాస్త్రి, ఎ. యస్. ఆర్. వంకులు వాదించగా ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె. పద్మనాభరెడ్డి వాదించారు.

ప్రపంచ
ప్రఖ్యాత
కాఫ్
సిరప్

కోరింట
దగ్గులకు ఇతర
అన్ని దగ్గులకు

ఫెర్టూసిన్
పిల్లలకు పెద్దలకు వాడదగినది
ఇండియాలో తయారుచేయబడినది
ఫ్రాంక్ రాస్ అండ్ కంపెనీ లిమిటెడ్
కలకత్తా.
ఇటాలియన్ మెడిసిన్
స్విట్జర్లాండ్(సెంట్రల్ స్విట్జర్లాండ్)(స్విట్జర్లాండ్ పాంతం)
వారితో యేర్పాటు ప్రకారం

లవ్-ఓ, విటోలా, గ్రీన్ టాప్



ప్రపంచ విప్లవానికి కేంద్రం మాస్కోకాదు, పెకింగ్

చైనా ధోరణిపై యుగోస్లావియా విమర్శ

బెల్గ్రేడ్, ఏప్రిల్ 16:

స్టాలిన్ మృతి పిమ్మట మాస్కోనుంచి పెకింగ్‌కు ప్రపంచ విప్లవకేంద్రం మారిందని చైనా కమ్యూనిస్టులు భావిస్తున్నట్లు యిక్కడ విక్రయించబడుతున్న ఒక చిన్నగ్రంథం పేర్కొంటున్నది.

యుగోస్లావియా అధికార పార్టీ పత్రిక "బోర్బా" సిబ్బందికి చెందిన శ్రీ మిల్లీ పెలిక్ రచించిన "చైనా విధానం-యుగోస్లావియా వ్యతిరేక ప్రచారం తెరచెనుక గాథ" అనే చిన్న పుస్తకంలో పై విషయం కలదు

ప్రపంచ విప్లవానికి ఒకే ఒక కేంద్రం వుండాలనే గుర్తింపుతో చైనా వాయువులు పోలిక మరణానంతరం విప్లవకేంద్రం మాస్కోనుంచి పెకింగ్‌కు మరలిందని అనుకొంటున్నారు ఇందువల్లనే ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం అనుసరించదగు విధానాలను ప్రయోగించదగు తంత్రాలను నిర్వచించే హక్కు తమకు కలదని చాగా భావిస్తున్నారు కూడా" అని శ్రీ మిల్లీ పెలిక్ వ్యాఖ్యానించారు.

చైనా వలనే ఎక్కువ ప్రమాదం

హారిమన్ హెచ్చరిక

వాషింగ్టన్, ఏప్రిల్ 16: సోవియట్ రష్యాకంటే కమ్యూనిస్టు చైనానుంచే ఎక్కువ ప్రమాదం కలదని, అభిప్రాయాన్ని తూర్పు ఆసియా వ్యవహారాల ఉపమంత్రి శ్రీ అవరిల్ హారిమన్ గత రాత్రి టెలివిజన్ గోష్ఠిలో వ్యక్తపరిచారు

అమెరికాకు రష్యాకంటె చైనానుంచి ఎక్కువ ప్రమాదం కలదంటూ శ్రీ హారిమన్ ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు.

"యుద్ధంవల్ల చైనా ఎక్కువగా నష్టపోతే లేదు. మీరు మిక్కిలి కొంత మేర సంధి వంతనష్టపోవని చైనా నాయకులలో కొందరు అభిప్రాయపడుతున్నారు.

అందువల్ల కృశ్చేవ్‌కంటె చైనాయే సమరానికి దిగ పాహసించే ప్రమాదం వుంది. అయితే సోవియట్ సహాయం లేనిదే చైనాయే యుద్ధానికి ఉపక్రమించడం చాలా కష్టమైనపని."

లోక్‌సభలో కొందరు ఆంధ్రసభ్యులు

బొడ్డేపల్లి రాజగోపాలరావు

పెండేకంటి వెంకటసుబ్బయ్య

కర్నూల్ డి. ఎస్. రాజు

శ్రీమతి యశోదారెడ్డి



కాకి కె. ఎల్. రావు

పెంపరిశంకర తిరుమలరావు

సెంట్రల్ ఫుట్‌వేర్ ట్రెయినింగ్ సెంటర్
మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, గిండీ, మద్రాస్-32.

పాదరక్షల తయారీలో మేనేజర్లు/ఫోర్‌మన్లను తర్ఫీదుచేయు జాతికి 1962 ఆగస్టు 1 వ తేదీనుండి ప్రారంభమయే సర్టిఫికేట్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.

శిక్షణ కాలపరిమితి: మేనేజర్లకి, ఫోర్‌మన్లకు శిక్షణకాలం 19నెలలుంటుంది; మొదటి 9 నెలల తరువాత 1 నెలవిరామంవుంటుంది.

కనీస విద్యార్హతలు, అనుభవము: అభ్యర్థికి ఈ క్రింది అర్హతలు వుండి తీరాలి:—

(ఎ) ముఖ్యంగా మెట్రిక్యులేషన్ లేక దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణుడైనట్లు సర్టిఫికెట్టు;

(బి) దర్శపు పనిని నేర్చే పాఠశాలనుండి డిప్లొమా కాని, సర్టిఫికెట్ కాని పొందివుండాలి; లేక పాదరక్షలను తయారు చేయడంలో 3 సంవత్సరాల ప్రత్యక్షానుభవం వుండాలి; మరియు

(సి) హిందీ, లేక ఇంగ్లీషు భాషలో వ్యవహారజ్ఞానం వుండాలి.

వయఃపరిమితి: అభ్యర్థికి 1-7-62 వ తేదీనాటికి 20-35 సంవత్సరాలమధ్య వయస్సు కలిగివుండాలి. అంతకుముందే ప్రభుత్వోద్యోగములో పనిచేసేవారు, ఆ ప్రభుత్వ శాఖవారిచే నిర్ణయించబడిన అభ్యర్థులకు ఈ వయఃపరిమితిని సడలించే అవకాశంవుంది.

ఉపకారవేతనము, ప్రాస్పెక్టసు మొ: తిర్గీసుపొందిన అభ్యర్థులకు నెల 1 కి రూ. 60/- ఉపకారవేతనము లభిస్తుంది

ప్రాస్పెక్టసు, దరఖాస్తుఫారములు డెప్యూటీ డైరెక్టర్, సెంట్రల్ ఫుట్ వేర్ ట్రెయినింగ్ సెంటర్, మద్రాస్ వారికి నెల్లించదలచినవారిగా కాస్ చేయబడిన 50 నయాపైసల పోస్టల్ ఆర్డరుతో డెప్యూటీ డైరెక్టర్, సెంట్రల్ ఫుట్ వేర్ ట్రెయినింగ్ సెంటర్, మద్రాస్-32 అన్న చిరునామాకు పంపించి, ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారముల ప్రతులను పొందవచ్చును. నిర్ణీతమైన దరఖాస్తు ఫారములను పూర్తిచేసి, డైరెక్టర్, స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ వారికి 1962 మే 31 వ తేదీనాటికి చేరేటట్లు పంపించాలి. డైరెక్టర్ ఆఫ్ స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్స్ చిరునామాలు, కింది ప్రాస్పెక్టసులో ఇవ్వబడినవి. DA 62/22

గంటల పంచాంగం

శ్రీశుభకృన్నామసంవత్సరం చైత్రశుక్ల త్రయోదశి 1962 సం॥ ఏప్రిల్ 17 మంగళవారం సూ॥ త్రయోదశి రా. 2-9; ఉత్తరఫల్గుణి రా. 2-6; వర్జ్యం ఉ. 7-13 ● 9-1 కు.

శుభ చతుర్థశి ఏప్రిల్ 18 బుధవారం సూ॥ చతుర్థశి రా. 4-17; హస్త రా 4-46; వర్జ్యం వ. 11-25 ● 1-12 కు॥

ఆంధ్రపత్రిక

ఒకరోజున ఇరువదింటిని కలకలక త్రుటియను కత్త మనంబున కను బాలుండను నని పేయుమనిని కథాయుగము కరమర్మపథకము ఇల్లన్ (మహాభారతము)

శ్రీశుభకృన్నామసంవత్సరం చైత్రశుక్ల త్రయోదశి మంగళవారం

చైనా జవాబు

పెకింగుతో త్రగాదా రెండు పద్ధతులలో నడుస్తున్నది. ఒకటి సరిహద్దులలో చైనా సాగిస్తున్న దురాగతాలను తట్టుకుంటూ వుండటం; రెండు, ఈ తగాదాను గురించి చైనా చేస్తున్న ఆరోపణలను, సాగిస్తున్న కార్యకలాపాలనుగురించి ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తూవుండటం. ఇట్లా ఈ తగాదా 1958 నుంచి అనంతంగా సాగుతోంది. కాని సమస్య పరిష్కారం కాగలక్షణం మాత్రం ఎక్కడా గోచరించడం లేదు, పైగా అది దుస్సాధ్యం అవుతున్నది.

విచిత్రం ఏమంటే, ఈ తగాదా ప్రారంభం అయిన వగ్గరనుంచి భారతదేశం ఒకరికి జవాబు చెప్పకోవలసిన పద్ధతిలోనే వ్యవహరిస్తున్నది గాని, ఒకరిని ఇందుకు జవాబుదారీచేసే పద్ధతిలో వ్యవహరించడం లేదు. అందువల్లనే చైనా అటు సరిహద్దులలో ప్రత్యక్షంగాను, ఇటు ఉత్తర ప్రత్యుత్తరాలలో పరోక్షంగాను తనదే పైచేయి అయినట్లు వ్యవహరించడానికి వీలు ఏర్పడిపోయింది. చైనాతో మనం వ్యవహరిస్తున్న పద్ధతిలో వున్న ప్రధానమైన లోపం ఇది.

ఈ లోపాన్ని ఆసరాగా తీసుకునే చైనా భారతదేశం మీద అర్థంలేని ఆరోపణలు, అడ్డదిడ్డమైన దూషణలు చేయగల్గుతున్నది. పైగా భారతదేశం అధర్మంగాను, తాను ధర్మంగాను వ్యవహరిస్తున్నట్లు లోకాన్ని మోసం చెయ్యాలని కూడా చూస్తున్నది. ఇందుకు ఏప్రిల్ 13 న భారత ప్రభుత్వానికి చైనా అందజేసిన ఉత్తరమే సాక్ష్యం. సరిహద్దులలో దురాక్రమణను ఉపసంహరిస్తేనేగాని మంతనాలకు దిగేదీ లేదని భారతదేశం అనడం ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవడం తనకు ఇష్టంలేదని భారతదేశం చెప్పడమేనని చైనా ఈ ఉత్తరంలో అంటున్నది. ఇది పైకి ఎంతో హేతుబద్ధంగా కన్పించినా కొంచెం తరచిచూస్తే, ఇందులో వున్న కుతంత్రం ఏమిటో విశదమౌతుంది. భారతదేశానికి చెందిన భూభాగాన్ని చైనా ఆక్రమించుకొన్నది. అక్కడినుంచి కదలకుండా సమాలోచనలు ప్రారంభంచెయ్యాలిఅని ఆదేశం కోరగా అందుకు మనం అంగీకరించే పక్షంలో, యథాస్థితిని చైనాచెప్పిన పద్ధతిలో అంగీకరించినట్లే అవుతుంది. అంటేగాక, ఇప్పటికీ ఈ తగాదాను గురించి రెండు మూడుసార్లు మంతనాలు నడిచాయి. అందుకు ఫలితంగా చైనా వైఖరిలో వచ్చిన మార్పు ఏమీ కన్పించడంలేదు. ఏప్రిల్ 13 ఉత్తరంలోకూడా తన ఆక్రమణలోవున్న భూభాగాలు అనాదిగా చైనావేనని పెకింగు ప్రభుత్వం వాదిస్తున్నది. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ధోరణిని అనుసరిస్తున్నట్లు ఆరోపణ చేస్తున్నది. కాని ఇందులో నిజం ఏమిటంటే పెకింగ్ ప్రభుత్వం పూర్వం చైనాను పాలించిన బందిపోటు చక్రవర్తుల విస్తరణ విధానాన్ని అవలంబించి, వర్తమాన ప్రపంచ పరిస్థితులను ధిక్కరిస్తున్నది; ఈ 20 వ శతాబ్దంలో బి. సి. నాటి కూటతంత్రాలను ప్రయోగిస్తున్నది. వాటిని బలపరుచుకోడానికి అబద్ధాన్ని తన విధానానికి ప్రాణంగా దిద్దుకుంటున్నది.

ఇది టిబెట్టు విషయమైన వర్తక ఒప్పందం విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని గూర్చి పెకింగ్ ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యానంలో ప్రస్ఫుటమై కన్పిస్తున్నది. సరిహద్దు వివాదానికిన్ని ఈ ఒప్పందానికిన్ని భారతప్రభుత్వం నిజంగా లంకె పెట్టలేదు. టిబెట్టుతో వర్తకం విషయంలో విధించిన సర్వ నిర్బంధాలను తొలగించే పక్షంలో ఒప్పందాన్ని గురించి మాట్లాడతానన్నది. ఆ సందర్భంలోనే సరిహద్దు వివాదాన్ని గూర్చి చెబుతూ చైనా తన దురాక్రమణను ఉపసంహరిస్తేనే తప్ప, మంతనాలు సాగి లాభం లేదని విశదం చేసింది. చైనాకి గనుక నిజంగా ఈ రెండు సమస్యలను పరిష్కారంచేసుకోవాలనిఉంటే, భారతదేశంచెప్పిన ప్రాదిపదికల ఆధారంగా మంతనాలకు సిద్ధం కావలసివుంటుంది. కాని చైనా అట్లా చేయడం లేదు. అవ్వా కావాలి, బువ్వా కావాలి అనే విధానాన్ని అనుసరిస్తున్నది. తమ దేశపటాలలో తాము ఈ మధ్య గీసిన గీతల ప్రకారం సరిహద్దు తగాదాను భారతదేశం తేల్చుకోవాలని, ఎటువంటి షరతులు లేకుండా టిబెట్టు వర్తక సమాధానం వ్రాసుకోవాలని చైనా కోరుతున్నది; అంటే దాసోహం అనమంటున్నది. భారతదేశం ఏమైనా చేయవచ్చు గాని, ఆ పని ఎన్నటికీ చేయదు; చేసేందుకు వీలులేదు.

శ్రీ విశ్వేశ్వరయ్య

శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్ణపురుషులు. పూర్ణమైన ఆయుర్దాయాన్ని అనుభవించి, తమ భౌతిక జీవితాన్ని చాలించారు. మహాత్మాగాంధిగారికి 125 సంవత్సరాలు బ్రతుకుదామని వుండేది. కాని భారత మహాపురుషులలో ఆ అదృష్టం శ్రీ విశ్వేశ్వరయ్యకు చాలా వరకు లభించింది. వేదం చెప్పిన విధంగా ఆయన "వందశరత్తులు" జీవితాన్ని అనుభవించి, మగ్గిన పండువలె రాలిపోయారు. ఇక్కడ విచారానికి తావులేదు.

రాజకీయ వేత్తగా, విద్యావేత్తగా శ్రీ విశ్వేశ్వరయ్య ఎన్నో పనులు చేశారుగాని, ఇంజనీరుగా ఆయన సాధించిన ఘనకార్యాలే ఆయనకు చిరస్మృతులుగా దేశంలో నిల్చిపోతాయి. ఇంజనీరింగ్ విద్యావ్యాప్తికి, దేశంలో సాంకేతిక పారిశ్రామిక యుగమన స్తత్వం పెంపొందడానికి ఆయన చేసిన కృషి అజరామరమై నిలుస్తుంది. పారిశ్రామికయుగం పాశ్చాత్య దేశాలలో తెచ్చిన అరాచకాన్ని గమనించి, ప్రణాళికా పద్ధతివలన దానిని తొలగించుకోవచ్చునన్న ఆలోచనను ఆయన ఎంతో ముందుగా చేశారంటే, ఆయన ధీనిశేషం ఎట్టిదో అవగతం అవుతుంది.

శ్రీ విశ్వేశ్వరయ్య జీవితం అందరికీ ఆదర్శప్రాయమైంది. ఆ జీవితంనుంచి నిన్నలు పెద్దలు నేర్చుకోవలసిన అంశాలు ఎన్నో వుంటాయి. అట్టి మహామహుని జీవితాన్ని సమగ్రంగా వ్రాయించి, దేశంలోని అన్ని భాషలలోను ప్రకటించి, ప్రజలకు అందుబాటులోవుండే ధరకు అది లభ్యం అయ్యేట్లు చేయడం కన్నా ఆయనకు స్మృతిచిహ్నంగా వేరే చేయవలసిన పనులేమీ అక్కరలేదు.

"పంచాయతీరాజ్‌లో రాజకీయ పార్టీల ఉనికి అనవసరం"

సమాజాధిపత్యంగల వ్యవస్థే లక్ష్యం కావాలని శ్రీ జయప్రకాశ్ అభిప్రాయం

ముసోరీ, ఏప్రిల్ 18:

సమాజాధిపత్యంకల సాంఘిక వ్యవస్థను నిర్మించాలంటే పంచాయితీరాజ్ సంస్థలకు జరిగే ఎన్నికలలో రాజకీయ పక్షాలు పోటీచేయరాదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ అన్నారు.

పంచాయితీ రాజ్‌లో ప్రజాపాలన అన్న విషయంపై జరిగిన చర్చలో ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ జాతీయ ప్రాంతాలకు ప్రజాస్వామ్యాన్ని అమలు జరిపిన చేయటమే పంచాయితీరాజ్ అనే అభిప్రాయంతో తాము ఏకీభవించలేమన్నారు.

గ్రామసభకు లోక్ సభకు లోక్ సభకు గ్రామసభకూ మధ్య ఉండే వ్యత్యాసానికి సంబంధ కాంతివ్యాప్తే పంచాయితీరాజ్ అని ఆయన అన్నారు.

సమాజాధిపత్యంగల సాంఘిక వ్యవస్థే పంచాయితీ రాజ్ లక్ష్యమనీ, ఈ వ్యవస్థలో విభేదాలను ఉమ్మడిఅభిప్రాయం ద్వారా పరిష్కరించి, తద్వారా సమాజంలోని పక్షాల మధ్య సుహృద్భావ సంబంధాల వృద్ధి చేయటమే ధ్యేయమనీ, సమాజంలో కాస్త వివిధాలు కలిగిందటానికి రాజకీయ పక్షాల సమతి స్తే ఈ ధ్యేయం అసాధ్యమౌతుందనీ శ్రీ జయప్రకాశ్ అన్నారు.

పంచాయితీరాజ్, పార్టీ పద్ధతులు పరస్పర విరుద్ధాలనే విషయాన్ని ఉద్ఘాటిస్తూ శ్రీ జయప్రకాశ్ తమ సిద్ధాంతాన్ని ధృవీకరించారు. పంచాయితీరాజ్ పేరునుండి ఉద్భవించిందనీ, పార్టీ పద్ధతిలో నిర్ణయాలను పైనుండి అమలు పరచటంలేక, కొద్దిమంది నిర్ణయాలు చేయటం ఉంటుందనీ ఆయన వివరించారు. పంచాయితీరాజ్‌కు ప్రత్యక్షంగా ఎన్నికలు జరుగరాదనీ, అలా జరిగితే అసలు పంచాయితీరాజ్ వ్యవస్థే తిలక్కిందు కావలదనీ ఆయన అన్నారు. గ్రామస్థాయిలో పోటీచేయరాదని రాజకీయ పక్షాలు తీసుకోవలసిన నిర్ణయించాయనీ, యీ నిర్ణయాన్ని బ్లాక్, జిల్లాస్థాయిలలో కూడ అమలుపరచకపోవటానికి కారణం కనిపించదనీ శ్రీ జయప్రకాశ్ అన్నారు.

రాజకీయపక్షాలు ప్రవేశించే విధానకు సురక్షితంచా మాడటానికి ప్రజలను విద్యావంతులు చేసే ఉద్యమాన్ని ఆరంభించాలని ఆయన అన్నారు.

శ్రీ దేవ ప్రసంగం

కేంద్ర సమాజాభివృద్ధిశాఖామంత్రి శ్రీ ఎస్. కె. దేవ ప్రసంగిస్తూ గ్రామ ఎన్నికలలో పోటీ చేయరాదని పెద్ద రాజకీయపక్షాలు తీసుకున్న నిర్ణయం ఎడల హర్షం ప్రకటించి, పెద్ద పంచాయితీసంస్థలకు కూడ ఈ నిర్ణయాన్ని అనుసరింప చేయటానికి ప్రయత్నాలు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు గ్రామ కాయకుల సహాయం కోరుతారనీ, తద్గ్రామ కాయకులు వారందరికి ఏదోఒక రాజకీయ పక్షానికి చెందినవారు కావటంవల్ల ఇలాంటి ఒప్పందాన్ని ఎలా అమలు పరచటం అనేదిమయం ఊహించటం కష్టమని శ్రీ దేవ అన్నారు.

ప్రజలకు రాజకీయ విజ్ఞానాన్ని కలిగించటమే ఏకైక మార్గమని ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్ ఊహించిన సమాజం, సమాజాభివృద్ధి కార్యక్రమం లక్ష్యాల సమన్వయంగా ఉందని, ప్రభుత్వంలోని ఉన్నత స్థాయిలో ఉన్న అధికారం క్రమశః తక్కువ స్థాయి సంస్థలవరకు కావాలని తాము హర్షిస్తున్నామనీ శ్రీ దేవ అన్నారు.

శాంతినికేతన్, ఏప్రిల్ 15:

ఏడాది పొటు జరిగిన టాగూర్ శతజయంత్యుత్సవాలు నిన్న శాంతినికేతన్‌లో ముగిశాయి. నిన్నటి ఉత్సవకార్యక్రమంలో దైవప్రార్థనలు, టాగూర్ రచనలమండి కొన్ని ముఖ్యఘట్టాల పఠనం, టాగూర్ గీతికాలాపన జరుపబడ్డాయి.

తూర్పు నేపాల్ అంతటా అశాంతి పరిస్థితులు

సేనలతో విప్లవకారుల సంఘర్షణ

కాట్మాండ్ (బీహార్), ఏప్రిల్ 15:

నేపాల్ లోని భిన్నధోరీపద్ధతుల్ శుక్రవారం నాడు విప్లవకారులకూ ప్రభుత్వ సేవలకూ పోరాటం జరిగిందనీ, సైనికులలో ఇద్దరు హతులైనారనీ, ఇతరులు పలువురు తీవ్రంగా గాయపడ్డారనీ నేపాల్ కాంగ్రెస్ ప్రముఖుడు మీషరాజ్ ఉపాధ్యాయ నిన్న విక్కడ తెలియజేశారు.

నేపాల్, భారతదేశాల సరిహద్దుకు 2½ మైళ్ళదూరంలో జరిగిన ఈ పోరాటం సుమారు 7 గంటలసేపు సాగిందనీ, తుదకు విప్లవకారులదే పైచేయి అయిందనీ ఆయన అన్నారు. ఇరువైపుల సేనలు పెట్టూ, ఒక పిస్తోలూ, 18 తుపాకులూ విప్లవకారుల వశమైనాయట, గాయపడినవారి కొరకని స్థానిక ఆస్పత్రికి తీసుకువచ్చారు.

జయనగర్ నుంచి వచ్చిన మరొక వార్తనుబట్టి విప్లవకారులు ఈ నెల 10 వ తేదీన బాంగ్రింగ్ పోలీస్ పోస్టు నుంచి పట్టుకొన్నారు. అది నేపాల్ తూర్పుభాగంలోని 3 వ నంబరు జిల్లాలోవుంది. అక్కడి పోరాటంలో కూడా నేపాల్ సైనికులిద్దరు హతులైనారు.

విప్లవకారులు భాట్నంధూపు తూర్పున 60 మైళ్ళలో కల సిందూలిగాడీ దిశగా కదిలివచ్చారట.

కాంచన్ జిల్లాలోని నేపాలీ కాంగ్రెస్ వాలంటీర్లు ఇటీవల రెండు పోలీసు స్టేషన్లపైన, ఒక ఉపజిల్లా ప్రధాన కేంద్రంమీదా దాడులు జరిపినట్లు తెలిసింది.

నేపాల్ తూర్పు ప్రాంతమంతటా అశాంతి ఏర్పడిందనీ, 8 వ నంబరుజిల్లాలోనూ, ఒఖల్ ఢాంగాలోనూ కూడా విప్లవకారుల దళాల ప్రారంభిమైనాయనీ తెలిసింది.

మాజీ మంత్రిపై నిఘా

కొయిరాలా ప్రభుత్వంలో అడవుల మంత్రిగా వుండిన శ్రీ శేఖరాజ్ పంత్ ని, 16 నెలలు నిర్బంధంలోవుంచివిడిచిన్నాక, ప్రభుత్వం మిన్న విడుదల చేసింది. ఆ దరిమిలాను, ఆయన భాట్మాండూలోయ విడిచి ఇంకెక్కడికీ వెళ్ళరాదని మాత్రం నిఘా పెట్టింది.

కొయిరాలా ప్రభుత్వంలో సహాయ మంత్రిగా వుండిన శ్రీ పంత్ పోదర ద్వారకీరాజ్ కాఠూరాణి ప్రస్తుతం భారతదేశంలో ప్రవాసం వుండి, పదభ్రష్టం చేయబడిన ప్రభుత్వ మంత్రులలో ఆరుగురూ, పార్లమెంటు సభాపతి ఇంకా నిర్బంధంలో వున్నారు.

కాజీపేట-జలార్పా మధ్య ఆటంకం తొలగింపు

హైదరాబాదు, ఏప్రిల్ 15. కేంద్ర రైల్వే కాజీపేట-జలార్పా మార్గములో నిన్న సాయంత్రము 4-40 నుండి రైళ్లు యథాప్రకారం మార్గంలో నడపటం ప్రారంభించాయి.

పెద్దపల్లి జంక్షన్ సమీపాన పట్టాలు తప్పినందున 18 వ తేదీనుండి ఈ మార్గంలో సరకుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులకు కలిగిన కష్టనష్టాలు జరుగుతోంది.

ఈ పరిస్థితి అతి బాధాకరమైన పరిస్థితులలో మంత్రి పర్యటన ఏర్పరిచారు. బహుశః ఇలాంటి పరిస్థితి ఇదివరలో ఎన్నడూ వుత్పన్నమై వుండలేదు.

ఏప్రిల్ 4 వ తేదీ మంత్రివర్గం రద్దయినప్పుడు శ్రీ నెహ్రూ అస్వస్థులుగా వున్నారు. అది అంతా శీఘ్రమైపోతే కాకపోయినప్పటికీ చాలా బలహీనపరచింది. తరువాత కొన్నాళ్ళవరకు అడపాదడపా ఎక్కువ కాలం తలనొప్పి వచ్చేది. వైద్యులు విపరీతంగా మందుల వాడకపోవడం అయనకు విశ్రాంతి కన్నగిలించింది.

ఈ మధ్య గ్రహణ మూలస్థాయికి వచ్చినా, మనిషిమాత్రం బాగాకోలుకోలేదు. పైగా ఆ తరువాత కూడా మళ్లీ కొద్దిగా జ్వరం తగిలింది.

ఇలా మందంమీదే వుంటూ శ్రీ నెహ్రూ తమ మంత్రిమండల జాబితాను యాపాదించారు. అలా రూపొందించడంలో అనేకమందితో మాట్లాడారు. ఓపికగా వారి వాదనలు విన్నారు. ఎంతో ఆలోచించారు. ఇందులోనూ ఎంతో శక్తిని ఆ విధంగా ధారపోశారు తమ సహచరుల గురించి తగు నిర్ణయాలు చేశారు.

* * *

శ్రీ నెహ్రూ అస్వస్థతకు కొందరు ఆపరాగా తీసుకుని తమకు పూర్తి మంత్రిపదవి కావాలని ఆయనను విసిగించారు. తమతో టేబిళ్లకు కప్పమని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రజలకు రాజకీయ విజ్ఞానాన్ని కలిగించటమే ఏకైక మార్గమని ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్ ఊహించిన సమాజం, సమాజాభివృద్ధి కార్యక్రమం లక్ష్యాల సమన్వయంగా ఉందని, ప్రభుత్వంలోని ఉన్నత స్థాయిలో ఉన్న అధికారం క్రమశః తక్కువ స్థాయి సంస్థలవరకు కావాలని తాము హర్షిస్తున్నామనీ శ్రీ దేవ అన్నారు.

విజయవాడ ఉపఎన్నిక

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 16

కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు విజయవాడ దక్షిణం నియోజకవర్గంలో నిన్న జరిగిన ఉపఎన్నికలో 2,178 ఓట్ల మెజారిటీతో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావును ఓడించారు.

మాజీ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి మరణంవలన ఈ ఉపఎన్నిక జరిగింది.

ఓట్ల వివరాలు.

డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు (కాంగ్రెసు)	28714
కాట్రగడ్డ రాజగోపాలరావు (కమ్యూనిస్టు)	21,535
ఎన్. అప్పారావుగుప్త (ఇం)	818
చెల్లని ఓట్లు	427
మొత్తము ఓట్లు	61,416
మొత్తం పోలైనవి	45994

మద్రాసునగరపాలన వికేంద్రీకరణ

శ్రీ కామరాజనాడార్ చే ప్రారంభోత్సవం

మద్రాసు, ఏప్రిల్ 15: మద్రాసు నగర పరిపాలన వికేంద్రీకరణ పథకం అమలుకు మొన్న ఉదయం కార్పొరేషన్ స్టేడియంలో ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకంక్రింద, నగర పరిపాలన మెరుగుపరిచేందుకు నగరం 10 విభాగాలుగ విభజింపబడుతుంది.

ప్రారంభోత్సవ సభకు ముఖ్యపట్టణ పరిపాలనా శాఖామంత్రి శ్రీ ఎస్. ఎస్. అబ్దుల్ మజీద్ అధ్యక్షత వహించారు. శ్రీ కుచేలర్ మంత్రులకు స్వాగతం చెప్పారు. 1901 లో 5 లక్షలు జనాభా యిప్పుడు 27½ లక్షలకు పెరిగినందున, ప్రజలకు ఎక్కువ వసతులు కల్పించేందుకు కార్పొరేషన్ ఎక్కువ పనిచ్చు ఖర్చుచేయవలసి వుంటుందని, యిందువల్ల త్వరగా నగరవాసుల యిబ్బందులు తొలగుతాయని, మంత్రి శ్రీ అబ్దుల్ మజీద్ అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ మాట్లాడుతూ, ఈ పథకంవల్ల అయ్యే అదనపు ఖర్చును భరించే నిమిత్తము ఆదాయాన్ని పెంచుకోవలసిందిగా కార్పొరేషన్‌కు ఈ పథకంక్రింద అధికారం యివ్వబడిందని, ఆదాయాన్ని పెంచుకునే విషయంలో కార్పొరేషన్ ధైర్యపడవలసిందేమీ లేదని అన్నారు. కామరాజ నగర్ శ్రీ ఆర్. కాలనుప్రత్యాన్నం వందన సమర్పణచేశారు.

సంపాదకీయం

పదవులకోసం ప్రధానిపై ఒత్తిడి

[మహేశ్‌చంద్ర]

కొందరికి అలా ఉన్నతహోదా లభించడం చూసి తమకుకూడా అలా హోదా పెంచాలని అడగడానికి వారికి మరింత ధైర్యం కచ్చింది.

ఈ సంఘటన నిజంగా చాలా అవమానంగా గోచరించింది. మంత్రిహోదా లేనివారు ఈ విషయంలో ప్రభుత్వోద్యోగులవలె వ్యవహరించి పీనియారిటీ గురించి పోట్లాడుకున్నారు.

ఇదంతా చూడగా ఇకముందు పబ్లిక్ సర్వీస్ కమీషన్ కంటేకి ఏదయినా కేంద్ర మంత్రి మండలికి కూడా ఎర్పాటు చేయాలని, ఒక ప్రత్యేకసాక్షి వ్యాఖ్యానించారు. ఇది సాధ్యం గాకపోతే, ఈ మంత్రుల ప్రవర్తన వ్యవహారం ప్రభుత్వ కార్యదర్శులకు కప్పగించవలసి వుంటుంది. వాళ్ళకి పిరి మంచిపెడ్డలు, కష్ట పూరుల్లు ఇంకా బాగా తెలిసివుంటాయి. పీనియారిటీ గురించిన సంబంధాలు గట్టిగా నిర్ణయించి పాటిస్తారు.

అస్వస్థులుగా వున్నందున అవతలి వారిని శ్రీ నెహ్రూ కలవలేక పోయినందున, గట్టిగా పరిడిచెప్పి ఖీస్కరించుకు కూర్చున్న కొందరికి శ్రీ నెహ్రూ లాంగవలసివచ్చింది. అందుకే ఈమారి మంత్రులసంఖ్య 17 అయింది. రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు తమ మంత్రివర్గాల సంఖ్య మరీ పెంచివేస్తున్నారని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆందోళన పడుతున్న సమయంలో ఇది జరిగింది. అయితే కొన్ని రాష్ట్రాలలో వున్న ముఖ్యమంత్రులు, ఆ బాధ, మాత్రం శ్రీ నెహ్రూకు ఎదురుకోలేదు. ఇది నిజంగా అదృష్టమే.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో ముఠాలు లేవు. కాని, కొందరు తమ పదోన్నతి, స్థాయి, పెరగాలని మాత్రం తహతహ లాడుతుంటారు. ఏమయినా మనూభాయిపా వ్యవహారం ఇంతవరకు రాష్ట్రాలకే పరిమితమైవున్న తిరగాడాల స్వయాపాన్ని కేంద్రానికి కూడా రవంతేరుచి చూపించింది.

ఛాంపేరుకు మొదటి జాబితాలోనే శ్రీ నెహ్రూ పేరు అయితా అయిన రాష్ట్రపతి భవనంలో ప్రమాణ స్వీకారానికి హాజరుకాలేదు. పైగా తన కిచ్చిన శాఖపట్ల అసంతృప్తి వెలిబుచ్చారు. విదేశీ వాణిజ్యశాఖ మంత్రిగా ఎక్కువ అధికారం కావాలని కోరారు. మంత్రి హోదా కావాలని అయనకూడా వాదించారు. అయితా వెంటనే మళ్లీ కాస్త ఆలోచించారు. ఇంకో సారి రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం జరిగితే అయన కూడా పాల్గొనవచ్చునేమో.

శ్రీ మా మంత్రిగా చాలా పనుకులు అయితా రెండుసార్లు నెహ్రూతో బహిరంగంగానే ఘర్షణపడ్డారు. కాని ప్రభుత్వంనుంచి తప్పుకునే ప్రసక్తి మాత్రం ఆయనకులేదు.

ఆ స్వస్థులుగా వున్నందున శ్రీ నెహ్రూ పాతమంత్రుల పందరినీ తిరిగి తీసుకుంటూ త్వరలో తాము కోలుకున్నాక మంత్రివర్గ పునర్నిర్మాణం చేస్తామని హామీనిచ్చి వుండవలసింది ఇంకుకల్ల ఆయన కలతిదిశారం, కాస్త తగ్గేది. పార్లమెంటరీ కార్యదర్శులకు, ఉప మంత్రులకూడా పని చేశారేది.

శ్రీ నెహ్రూ ఇప్పుడు చేసిన కొద్ది పాటిమార్పులు, ప్రమాదకరమైన, ఆయన జబ్బుపడడానికిముందు ఆలోచించినవే. కాని శాఖల పునః పంపిణీలో చేసిన మార్పులు గురించి ఇంకొక్కటి ఆలోచించవచ్చు. ఉదా: శ్రీ జగజీవన్‌రామ్‌ను రైల్వేలనుంచి తప్పించి సర్దార్ స్వరణ్ సింగ్‌కు కప్పగించడంలో స్పష్టమైన లక్ష్యం సాధించినట్లు ఏమీ కనపడదు.

స్వరణ్ సింగ్‌కు మునుపుండిన ఉక్కు గనులశాఖ ఇప్పుడు ఇంకొకరి కిచ్చినందున ఆయనకు పేరే ఏదయినా చూపవలసికాకపోవడం యదార్థమే. అయిన ఈ పునః విభజన కొంతకాలం ఆపివుంటాల్సింది. శ్రీ నెహ్రూకు తగిన ఆరోగ్యం, ఓపిక, తిరిగి చేతూరాక శ్రద్ధగా ఆలోచించి చేయదగినపని అది.

* * *

మంత్రిమండలిలో ఇతర పోస్టు ప్రకటించి, ఉపమంత్రుల పార్లమెంటరీ కార్యదర్శుల ఎన్నిక, జరిగినప్పుడు ఇక్కడ కొంత, ఆశక్తి నిలిచిపోవలసి వుంటుంది.

ఈ ఉపమంత్రుల ఎన్నిక గురించి శ్రీ నెహ్రూ అంత తీవ్రంగా ఆలోచిస్తారని అనుకోనక్కర్లేదు. ఆ పదవులు పోయినవారు, వాటికై ఉబలాట పడేవారు ఇప్పుడు ఆయాశాఖల మంత్రులచుట్టూ తిరగవలసి వుంటుంది.

ఒకవిధంగా చూస్తే ఆయాశాఖల మంత్రులే ఈ నిర్ణయాలు చేసుకోవడం మంచిది. ఎందుకంటే వారిక్రిందనే పని చేయవలసి వుంటుంది.

కాని ప్రధాని అధ్యక్షతన మూలంగా ఏర్పడిన విచిత్ర పరిస్థితులలో ఇది సీనియర్ మంత్రులలో పరస్పర కలహాలకు దారితీయవచ్చు. అనగా ఉపమంత్రి పదవులకు కూడా కొత్తతరహాయుద్ధం, పోటీ సంభవిం కావచ్చు.

ఈ సెలవు ప్రారంభంలో పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగినప్పుడే కొందరి ఆలోచనలు ఆ ధోరణిలో సాగాయి. అసమావేశానికి శ్రీ నెహ్రూ హాజరవలేదు. అందులోనే ఆయనను పార్టీ నాయకునిగా ఎన్నుకున్నారు. తృతీయ లోక్‌సభ సమావేశం మొదటి రోజుల్లో ఈ ఉపమంత్రి పదవుల ఘర్షణ తీవ్రంకాక అవకాశాలున్నాయి.

పీనియరు మంత్రులు పార్లమెంటులో తమ అనుచరుల సంఖ్య పెంచడానికి, ఇక ప్రయత్నాలు చేస్తారు. రాజకీయ ఆశయింపులలో ఈ లక్ష్యం కూడా గోచరింపగలదు.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో

లేఖలు

రెండవ పంట

ఆర్యా, ఆంధ్రపత్రిక 28-3-1962 శాఖీయుల లేఖలు తిరిగి కేంద్ర సర్కారు వరి సెంట్రలు డెల్టాలో రెండవపంటా అన్నదిపై కేంద్ర ప్రాపిలేఖ వదివితివి. అందలి విషయములు అన్నియు యదార్థములనే సమ్మతి లేదు. కాని దానికి సమాధానముగా 10.4.1962 శాఖీయ ఆంధ్రపత్రికలో "జాతీయ పంటకు పుష్కలంగా నీరు" అన్నదిర్థిక చాలా బాధాకరముగాయున్నది. గన్నవరం బ్రాంచి కెనాల్ అనిస్టాంటు యింజనీరు గారు ఉద్ఘాటన జాతీయ చేలకు 6-4-1962 శాఖీయసమాత్రమేతన్నిధి చేసియున్నారు. ఆ రోజున ఉదయం 10 గంటలకు నిరవధిక మయిన రసూరము 6 దుక్కులవర్షం కూడా పరిసినది. కాని మధ్యాహ్నం వర్షము వదిలి పోయాకవచ్చారు. కాని వచ్చే సమయమునకు నీరులేని చేలయందుకూడ నీరు పుండుట సహజము. దానిమీదట కాని నీరు విడుదలలో ఏ లోటులేదని రైతులు ఆందోళన ఏమియు లేదని చెప్పినట్లుగా ది 10-4-62 న శాఖీయ పత్రికలో వెలువడిన వార్తలు ఎంతమాత్రము నిజము కాదు. కాని సరి శ్రీ కూచి వెంకటసుబ్బారావుగారి చేసుకూర్చుని చూచి వారి చేలని ఆ వర్షపునీరు మాత్రమే కొబ్బరిగాని వర్షాలు అయినప్పటికీ సదరు సుబ్బారావుగారి చేసు అందరిచేలన్న పల్లము వెంట్రిం కాలువమీద మూటికి 25 వరుసల చేలమాత్రమే పంటలు పండుసు. మిగతా చేలకు పెట్టిన పెట్టుబడులు కూడా రాకేమో అని రైతుల ముఖ్యంగా ఈ సంవత్సరం ఆందోళన చెందుచున్నారు. ముఖ్యంగా పరిశీలిస్తేమిగతా 75 వరుసల, చేలు అధికారులు అసలు చూడలేదు. మా గాలువనుంటలోని చేలలో బంతి అటకూడ ఆడుకోవచ్చును. దానినిబట్టి నీరు ఎక్కడుంగా వస్తుందో అనుకున్నదో తేడా మీకే తెలియును.

తరువాత దరిమిలావచ్చిన గవర్నర్ ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారు నిచ్చేసినపుడు కూడ సదరు శ్రీ సుబ్బారావుగారిచేసు మాత్రం పరీక్షచేసి ఎకరానికి 15 టు 18 వస్తాలు వరకు పండును. చేలకు ఎటువంటివర్షము లేదని చెప్పియున్నారు. పైఅధికారులు తనిఖీలకు వచ్చేముందు కాలువలలో మామూలు నీరుకన్న ఎక్కువ నీరు వుండుట సహజం చేలు పూడ్చివేసి మొదలు రైతు ఆశేకనిగను లయినటు వంటి కష్టములకు గురిఅయ్యాడు. పూడ్చివేసి తెప్పుగా చేలకు అడ్డపుయను ముండిపుయునువట్టి నిపరీక్ష వస్తములు వచ్చినవి. జానికోడు పశాలములో తగినన్ని ఎరువులు లభ్యమవక పశాలములో పరిశోధ నీరులేక యింకా అశేక లోపములవల్ల రైతులుఎప్పుడూ లేని ఈ సంవత్సరం మాత్రం చాలా భయాకాంక్షులై పుట్టారు కనుక ప్రభుత్వమువారు కనుగొని ప్రత్యేక వ్యవసాయశాఖ వారి తనపర్యవేక్షణ జరిపించి రైతులయొక్క న్యాయ సమ్మతమైన నీటిపన్ను వసూలు అప్పుచేయ కలిగించినారు విజ్ఞప్తి చేస్తున్నాను.

కూచివెంకట సుబ్బారావు.
(నూంకండ)

* * *

ఉగాదినాడు టీచర్ల దుస్థితి

ఆర్యా, చిత్తూరుజిల్లా రామకుప్పం పంచాయతి సమితిలో పనిచేయుచున్న కొందరి ఉపాధ్యాయులకు ఈ నెలకి రావలసిన 8 నెలల ఇంక్రిమెంట్లున్న 1-11-58 నాటి అరియర్సు బిల్లు పంపుక అజ్ఞాతస్థలాన్న అందని కారణముచేత ఈ సమితిలో పనిచేయు ఉపాధ్యాయులకు

గోవా విముక్తి భారత సహన శక్తికి ప్రబల నిదర్శనం

ఉత్తర రొడీషియా నాయకుని ఉద్ఘాటన

న్యూయార్క్, ఏప్రిల్ 16: ఆసమానసహనశీలియైన పరమ శక్తికి కొన్ని వ్యక్తులంటూ వుంటాయని, పోర్చుగీసు గోవా విమోచనకు భారతదేశం తీసుకున్న చర్య అందుకు ప్రబల నిదర్శనంగా నేర్కొనవచ్చునని ఉరోడీషియా యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్సు పార్టీ నాయకుడు శ్రీ కెన్నెత్ కౌండా ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆఫ్రికన్ ప్యాలెంట్రిత్ దినోత్సవ సభలో మాట్లాడుతూ గోవాలో భారతి చర్యను హర్షించారు ఆయనింకా ఇలా అన్నారు:—

"పోర్చుగీసుపట్ల భారతదేశం అసమానమైన సహనాన్ని ప్రదర్శించింది అంతే కాదు, ప్రపంచంలోని అమితశాంతికాముకులయినవారికి కూడా వారిలోని సహనాన్ని కొన్ని హద్దులంటూ వుంటాయనికూడా నిరూపించింది. ఆఫ్రికన్లు అహింసా సిద్ధాంతానికి కట్టుబడి వున్నారు. కాని ఆఫ్రికన్ల సహనం కూడా బాటిక్ పడలిపోతోంది. భారతదేశం చూపిన బాటనే ఆఫ్రికన్లు కూడా అనుసరిస్తారు.

భారత ప్రధాని శ్రీ నెహ్రూ భారతి ప్రజలు పోర్చుగీసుపట్ల అంతులేని సహనాన్ని ప్రదర్శించారు. అదేసమయంలో గోవా చర్యపట్ల ఆశ్చర్యాలు చేస్తూ భారత్ సహనశక్తిని, అహింసా విధానాన్ని సందేహిస్తున్న ప్రపంచానికి అసమాన సహనశీలికూడా కొన్ని పరిమితులుంటాయని ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపింది. భారతదేశం చూపిన ఈబాట ఆఫ్రికన్లకు ఆదర్శప్రాయం."

నిషేధింపబడిన దక్షిణ ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు ఉపనాయకుడు శ్రీ ఆలిబర్ టాంబో గోవాపై భారతి చర్యను సమర్థిస్తూ మాటలాడారు.

ఉత్తర రొడీషియా పరిస్థితిపై దర్యాప్తు జరుపుతున్న 17 రాజ్యాల సమితి ప్రత్యేక సంఘంలో సాక్ష్యమివ్వడానికి శ్రీ కౌండా గురువారం ఇక్కడికి విచ్చేశారు.

గోవా విమోచన పట్ల హర్షం

వలసరాజ్యాల విముక్తి సభలో తీర్మానం

లండన్ ఏప్రిల్ 14: పోర్చుగీసు నుంచి గోవా విమోచనాన్ని హర్షిస్తూ వలస ప్రాంతాల విముక్తి ఉద్యమ సంఘం తన వారికి సభాసభలో చేదిక్కడ తీర్మానం చేసింది.

గోవా విముక్తికి భారతదేశం మిలటరీ బలాన్ని ఉపయోగించినందుకు విచారం వెల్లడిస్తూ తీర్మానానికి చేసిన సవరణ 879-71 వోట్లతో లీగిపోయింది. పీస్ ఫ్రెండ్ యూనియన్ జాయకుడు శ్రీమతి వాల్టర్ మారిస్ సవరణ ప్రతిపాదిస్తూ సభ్యులపరిత్యాన్ని కాంతిపద్ధతులద్వారానే పోరాడాలని, హింసను విసర్జించాలని చెప్పారు

లీడ్స్ ప్రాంత నుండలి ప్రతినిధి భారతి యువకుడు శ్రీ జి. పాండే గోవా ప్రజలను విముక్తి చేయడం భారతి ప్రభుత్వ ప్రధమ కర్తవ్యమని, సైనిక బలాన్ని ఉపయోగించడానికి ముందు భారతదేశం చేయని ప్రయత్నమంటూ లేదని చెప్పారు.

అహింస చెడ్డదే; కాని పానిపత్తు యుద్ధం అప్పటికన్నా చాలా చెడ్డదే అన్నారు శ్రీ పాండే.

పొగగొట్టంపడి 11 మంది మృతి

బొంబాయిలో దుస్సంఘటన

బొంబాయి, ఏప్రిల్ 16. బొంబాయిలోని గ్రాంట్ రోడ్ రైల్వేస్టేషను దగ్గిరగల ఒక రెండతస్తుల భవనంలోవున్న పేరీ యొక్క 60 అడుగుల ఎత్తు సిమెంటు కాంక్రీటు చిమ్నీ (పొగగొట్టం) విరిగిపడి, 11 మంది పలిగిపోయి దుర్మరణం పాలయ్యారని తెలుస్తోంది. మరణించిన వారిలో 80 సంవత్సరాల వృద్ధుడు పలుగురు పిల్లలూకూడా వున్నారు. గాయపడ్డ మరి తొమ్మండుగుర్ని ఆస్పత్రిలో చేర్చారు.

రాత్రి ఒంటిగంటకు చిమ్నీ విరిగి యింటి కప్పుపెబడి అది కూలినప్పుడు నిద్రలో మునిగి వున్నారు. ఇంతవరకు అగ్నిమాపక రక్షణాధికారులు 10 మృతి దేహాలను వెలుపలికి తీయగలిగారు.

లోక సభలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు

శ్రీ గోపాలన్ ఎన్నిక

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 16 కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటరీ వర్గం నేడిక్కడ సమావేశమై లోక్ సభలో తమవర్గం నాయకునిగా శ్రీ యస్. వి. జాంగే స్థానే శ్రీ ఏ. కె. గోపాలన్‌ను ఎన్నుకున్నది. శ్రీ జాంగే యిటీవల ఎన్నికల్లో ఓడిపోయిన సంగతి విదితమే.

శ్రీ గోపాలన్ లోక్‌సభ కమ్యూనిస్టు వర్గం నాయకునిగా ఎన్నిక కావటం యిదిరెండవసారి. మొదటి లోక్ సభలో కమ్యూనిస్టువర్గానికి ఆయన నాయకత్వం వహించి ఉన్నారు.

ఉపనాయకుని ఎన్నిక రేపు జరుగుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం సందేశం

హైదరాబాద్, ఏప్రిల్ 16:— "దేశోద్ధారకు డంటేనా అభిమానమను ఆపరిమితం. వారిస్ఫూర్తి పుత్రవాలో పాలా మనకు మించిన ఆనందం మరొకటి లేదు. పుత్రవాలు జయప్రదంగా జరిగి అవి దేశోద్ధారకునికి శాశ్వతము, సుందరమైన స్మారకము ఏర్పాటుకు దారితీయాలనని ఆశిస్తున్నాను" అని దేశోద్ధారకుని 24 వర్ధంతి సందర్భమున ఆంధ్ర పారస్వత పరిషత్తుకు పంపిన సందేశములో శ్రీ తెన్నేటి విశ్వనాథం చెప్పారు.

అనివార్య కారణాలవలన పుత్రవాలకు రాజాలనందుకు శ్రీ విశ్వనాథము క్షమార్పణ కోరారు.

హైదరాబాద్, ఏప్రిల్ 15:— శ్రీ ఆర్. వి. కృష్ణన్ ఐ. ఎ. ఎస్. నుచిత్తూరు జిల్లాలో ప్రథమశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ యస్ శ్రీశైలపతిని కృష్ణా జిల్లాలో తృతీయశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు.

ఇద్దరు ఆంధ్ర నాయకులకు జోహార్లు

వీరేశలింగం దేశోద్ధారకుల సంస్మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 16: ఆంధ్ర జాతి రూపురేఖలు దిద్ది జాతి పునర్వికాసానికి అనన్య కృషి గావించిన ఇద్దరు మహామహులకు నేడు యావదాంధ్ర ప్రజానీకము జోహార్లు అర్పించింది.

నేడు రాష్ట్రము నలుమూలల శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి జయంతి, శ్రీ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి వర్ధంతి జరిగింది

రాష్ట్ర రాజధానితో సహా రాష్ట్రములోని వివిధ ప్రాంతాలలో జరిగిన సభలలో ఈ ఇరువురు మహానుభావులకు తెలుగువారి శ్రద్ధాంజలి సమర్పించింది. వారి అడుగుజాడల్లో నడిచి, జాతి పునర్నిర్మాణానికి పాటుపడతామని మూడు కోట్ల ఆంధ్రులు ఆంధ్రులు నేడు ఆ పుణ్యపురుషులను స్మరించుకొని కపథము తీసుకున్నారు.

శ్రీ విశ్వనాథ్ దాస్

ఉత్తరప్రదేశ్ గవర్నరుగా ప్రమాణస్వీకారం

లక్నో, ఏప్రిల్ 16. ఉత్తరప్రదేశ్ కొత్త గవర్నరుగా శ్రీ విశ్వనాథ్ దాస్ నేడు పదవీ ప్రమాణస్వీకారం చేశారు. అలహాబాద్ ప్రధాన న్యాయమూర్తి ఆయనచేత ప్రమాణస్వీకారం చేయించారు

త్వరలోనే గోవాకు లెఫ్టినెంట్ గవర్నర్

ప్రజలు మరోవిధంగా నిర్ణయించేవరకూ గోవా కేంద్ర పాలితప్రాంతంగా వుంటుందని త్రివేదీ వెల్లడి

పాండిచ్చేరి, ఏప్రిల్ 15: గోవా, దమయ్యా, డామన్‌లలో సైనిక పాలన పరిసమాప్తం కాగానే లెఫ్టినెంట్ గవర్నరు నియామకం జరుగనున్నట్లు భారతి విదేశీ వ్యవహారాలశాఖ అదనపు కార్యదర్శి శ్రీ వి. సి. త్రివేదీ నేడిక్కడ వెల్లడించారు.

గోవాలోని పోర్చుగీసు యుద్ధ ఖైదీలను తరలించుకొని వెళ్ళటానికి నౌకలను పంపాలని పోర్చుగల్ యిప్పుడు నిశ్చయించిందనీ, వచ్చే వెల ఆరంభానికి నిర్బంధితులలో చాలమందిని పంపివేయటం జరుగవచ్చునని ఆయన అన్నారు.

ఆ తరువాత కొద్దిరోజులలోనే సైనిక పాలన పరిసమాప్తమై లెఫ్టినెంట్ గవర్నర్ ను నియమిస్తారని శ్రీ త్రివేదీ అన్నారు. ఆయనకు సహాయులుగా ఒక ప్రధాన కార్యదర్శిని నియమిస్తారనీ, ప్రస్తుతం ఉన్న పౌర పాలనని పదవిని రద్దుచేస్తారని శ్రీ త్రివేదీ వెల్లడించారు.

ఎనుమతి దినుమతి వ్యవహారాలు చూచేందుకు ఒక డిప్యూటీ చీఫ్ కంట్రోలరును నియమిస్తారని ఆయన అన్నారు.

లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎవరిని నియమించాలనే విషయంలో తుది నిర్ణయం ఇంకా జరుగలేదని ఆయన అన్నారు.

గోవాలాంటి చిన్న ప్రాంతానికి ప్రధాన కార్యదర్శి అవసరంలేదని, అయితే గోవాలోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఈ పదవి నేర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ శ్రీ త్రివేదీ వివరించారు.

పోర్చుగీసు నిర్బంధితులను పంపివేయటం అంటే పోర్చుగీసు వలసలలోని భారతీయుల పక్కనుండి భారత్ కు పంపించటమేనా అని ప్రశ్నించగా ఈ అభిప్రాయాన్ని భారత్ అంగీకరించజాలదన్నారు.

పోర్చుగీసు, భారత న్యాయశాస్త్రాలలో ప్రవీణుడైన వ్యక్తిని గోవాకు న్యాయసలహాదారునిగా భారత ప్రభుత్వము నియమించిందనీ, ఆయన పరిస్థితుల్ని తాత్కాలిక నివేదికలో పోర్చుగీసు న్యాయశాస్త్రంలోని కొన్ని భాగాలకు పెంటనే చేయవలసిన సవరణలను సూచించగలరనీ, మిగతా భారతదేశంలోఉన్న న్యాయశాస్త్రంతో గోవాలోని న్యాయశాస్త్రాన్ని సమన్వయించటానికి తీసుకోవలసిన సత్వర చర్యలను గూర్చికూడ సలహా లివ్వగలరనీ శ్రీ త్రివేదీ అన్నారు

సెప్టెంబర్ మాసాంతానికిగానీ అక్టోబరు మాసాంతానికిగానీ గోవాలోని పంచాయతీలకు ఎన్నికలు జరిగేందుకు వీలుగా ఓటర్ జాబితాలు తయారు చేయటమే గోవా పాలకుల ప్రథమ కర్తవ్యం అని ఆయన అన్నారు జాబితాల తయారీ కార్యక్రమం బాగా జరుగుతున్నదని ఆయన అన్నారు.

గోవా ప్రజలు మరోవిధంగా నిర్ణయించే వరకూ గోవా కేంద్ర పాలిత ప్రాంతంగానే ఉంటుందని ఆయన అన్నారు. ఇంతవరకూ మైసూరు, మహారాష్ట్రాలు అధికార రీత్యానో, అనధికార రీత్యానో, గోవాను తమ రాష్ట్రాలో కలపాలని అభ్యర్థించినట్లు ఆయన అన్నారు.

గోవా అభివృద్ధికి విస్తృత పాతిపదికపై తయారుచేసిన పథకం ప్రస్తుతం ప్రణాళిక సంఘ పరిశీలనలో ఉందనీ, దీనికి తుదిరూపం ఇచ్చి వచ్చే రెండవ భారత తృతీయ ప్రణాళికలో దీనిని విలీనం చేస్తారనీ, తూర్పధకం అనులు చేయటానికి త్వరలో చర్యలు తీసుకుంటారనీ శ్రీ త్రివేదీ అన్నారు.

ఆంధ్ర ఇంజనీర్లు ఊటీ ప్రయాణం

ఈ 16 నుంచి గుల్లాతీ సంఘంతో చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 15:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇంజినీరింగ్ సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ నాయకత్వాన రాష్ట్ర ఇంజనీర్ల బృందం నేడు ఉదగమండలం బయలుదేరి వెళ్ళింది.

నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీర్ (కాలువలు) శ్రీ జి. ఎ. వరప్పంహారావు, చీఫ్ ఇంజనీర్ (జనరల్) శ్రీ ఎ. ఆర్. వెంకటరామన్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎమ్. ఎస్. పంపత్ అయ్యంగార్ ప్రభృతులు ఈ బృందంలో వున్నారు.

పదోజాలాల వివాదంపై ఆంధ్ర ఇంజనీర్ల బృందం గుల్లాతీసంఘ సభ్యులతో ఈనెల 16 నుంచి సంప్రదింపులు జరుపుతారు. మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, మధ్యప్రదేశ్, మద్రాసు ప్రతినిధులు కూడా ఈ చర్చలలో పాల్గొంటారు.

విద్యుత్ బోర్డు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. ఎ. భాదిర్ కొన్నిరోజుల తర్వాత ఊటీ వెడతారు.

దేశోద్ధారకునికి శ్రద్ధాంజలి

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

శ్లో॥ శ్రీ మత్యాంధ్రేభలేస్మిన్ పరమ మధుర
వాగ్ధారణీం భాసయన్యః
దేశోద్ధారం ప్రకుర్వన్ వ్యలపదిహ మహావాయకో
విశ్వదాతా
కాశీనాథార్ణవేందుః పకల జనమనో నేతృ
నాగేశ్వరార్యః,
తస్య శ్రద్ధాంజలిం శ్రీకర పదయుగళే ధ్యార్ప
యామ్యావతోహం.

శా॥ కాశీనాథుని వంశరత్నము ప్రజా కల్యాణ సంధాయియై
దేశోద్ధారక పార్థివామనును నాగేంద్రి సమారాధనా
ప్రాశస్త్యంబును విశ్వదాతృతియు సంపాదించె ప్రఖ్యాతనా
నాగేసుండీశ్వర తత్పదద్వయి నమస్కృత్యింబు లర్పించెదన్

సీ॥ అతని దేశోద్ధారకాభిఖ్య పార్థివై
భారతదేశ విభ్రాజమయ్యె!
అతని విశ్వదదాన్యకాభిఖ్య గ్రోలిరి
పేద లీయిల కర్ణ పేయముగను,
అతని భారతిని నీడై యొప్పు దేవారి భా
రతి గాని భూపభారంగమందు,
అతని నేవయే ప్రతికాంగణంబున నొప్పి
అన్యుల కొదర్పమయ్యె భువిని,

సీ॥ మనుజ మాత్రుండె కాశీనాథుని కులార్థి
చంద్రజా నేశ్వరుండు విశ్వప్రదాత
అధిభారతిక్రమునను నాధ్యాత్మికమునగ
దేశమునుద్ధరించిన ధీరుడతడు.

మ॥ తెలుగుంభాషకు నెల్లు దేశమునకున్ నెల్లుల బ్రజాకోటికిన్
కలకాలంబును సేవజల్ తనవిఖ్యాతిన్ చిరస్థాయిగా
కలుమూలల్ నెలకొల్పె భారతమునన్ నాగేశ్వరుం డెవ్వరే
వల రేకోద్ధారణంబునం దతని కిడ్డై యుండిరే యాంధ్రులా!

వామపక్షంవైపు కొత్త ఫ్రెంచి ప్రభుత్వం మొగ్గు

డెబ్రి మంత్రివర్గంలోని ముఖ్యులకు తిరిగి స్థానం

పారిస్, ఏప్రిల్ 16:

కొత్త ఫ్రెంచి ప్రధాని శ్రీ జార్జిస్ పాంపిడో పూర్వపు మంత్రి వర్గంలోని ముఖ్యులను అందరినీ తీసుకొని కొత్తప్రభుత్వం ఏర్పాటుచేశారు. నేడది అధికార ప్రమాణస్వీకారం చేస్తుంది.

ఇక్కడి నాన్‌కిల్స్ ల్యాంగు మేనేజింగ్ డైరక్టర్ అయిన శ్రీ పాంపిడో, డెబ్రీ మంత్రివర్గం రాజీనామా యిచ్చినవిమాటల, రెండు రోజుల క్రితమే, ప్రధానిగా నియమితులైనారు.

కొత్త మంత్రివర్గ స్వరూపం చూడగా పాతపుతి భాయలు కన్పిస్తున్నవని కొందరు పరిశీలకులు అన్నారు.

డెబ్రీ మంత్రివర్గంలో 27 మంది సభ్యులు వుండేవారు ఇప్పటి కొత్త ప్రభుత్వంలో 29 మంది వున్నారు ముగుపటికంటె ఎక్కువమంది పార్లమెంటు సభ్యులు, రాజకీయాలే ప్రధాన లక్ష్యంగా కలవారు కొత్త మంత్రి వర్గంలో కలరు.

డెబ్రీ హయాంలో విదేశాంగమంత్రి శ్రీ మర్వియోలే పాంపిడో మంత్రి వర్గంలోకూడా కలరు కాథలిక్ పార్టీ సభ్యులు ఐదుగురు (మునుపటి ప్రభుత్వంలోకంటె ఇద్దరు ఎక్కువ), వామపక్షీయుడు శ్రీ గ్రాండ్వాల్ కూడా మంత్రులుగా నియమితులైనారు.

దేశోద్ధారక వర్ధంతి

శ్రీ గౌతు లచ్చన్న సందేశం

"మనదైన కుటుంబకము అను ఆర్యోక్తి ప్రకారము జగత్తు అంతా తనకు కుటుంబమని చెప్పుకొనే మహా పురుషుల కోవకు చెందిన వారు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారు. ఒక వర్గముకొరకు, ఒక పక్షమునకు కాక వారు ఆయన తలచినవారు కారు తనవాడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందంటే, ఆంధ్రులకు ఒక పేరు, ప్రత్యేక తత్త్వము ఏర్పడినవంటే ఆవాడు ఆంధ్రోద్యమంలో వారు పెద్దలలో పెద్ద అయి, ఆంధ్రావనికి ఇచ్చిన నేతృత్వము ఆంధ్ర పత్రిక ద్వారా వారు చేసిన ప్రోద్బలము కారణమంటే అతిశయోక్తి కాదు" అని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో స్వతంత్ర పార్టీ నాయకుడైన సర్దార్ గౌతు లచ్చన్న దేశోద్ధారకుని 24 వ వర్ధంతి సందర్భమున ఆంధ్ర పారస్వత పరిషత్తువారు జరిపే సభకు సందేశము ఇస్తూ, తెలియజేశారు.

సర్దార్ గౌతు లచ్చన్న ఇంకా ఇలా అన్నారు "అది 1932. నేను రాష్ట్ర కాంగ్రెసు సభ్యుడుగా విజయవాడ దుర్గాపిలాసకు రాష్ట్ర కాంగ్రెసు సభలకు హాజరు కావడానికి పంతులు గారి అమృతమైన అతిథ్యాన్ని, ఆదరాన్ని స్వీకరించాను. విశ్వదాత, దేశోద్ధారకుడు ప్రవర్తించిన అవి ప్రజలచేత, పరిపక్వత్వం చేత గౌరవింపబడి, పిలువబడిన ఆ మహా వాయకుని విశాల హృదయము, ఉత్కృష్ట ఆశయాలను, ఉన్నత స్థితిని చేరి వల్కించగలము తనవాడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడి అభ్యుదయానికి పునాదులు ఏర్పడినవంటే, అనాటి వారి త్యాగదీక్ష, నాయకత్వమే ప్రధాన కారణము"

"కేంద్ర శాసనసభకు వారు కాంగ్రెసు ప్రతినిధిగా పోటీ చేసినప్పుడు కృష్ణా, గోదావరి మండల ప్రజలు వారిని నెగ్గిస్తూ, చూపిన భక్తి ప్రపత్తులు మరువునకు రాజాలవు. దేశోద్ధారకునికి దేశోద్ధారకుడే సాటి. ఒకరిపట్ల ద్వేషముగాని, మరి ఒకరిపట్ల అనురాగముగాని వారికి వున్నట్లు నాకు కనిపించలేదు ఆయన దొక అమృతమైన మూర్తి. వారికి ఈ అమృతత్వము జన్మతః వచ్చింది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఈ రూపములో ఏర్పడిందంటే ఆనాడు వారు పెట్టినబిడి ఈ భిక్ష. ఆనాడు వారు చేసిన త్యాగము, చూపిన కార్యదీక్ష, ప్రధాన కారణము. ప్రజలు ఏ కులానికి చెందినా, ఏ పక్షానికి చెందినా, కుల, వర్గ, పక్ష భేదము లేకుండా వారిని నిండుగా ఆదరించేవారు. వారి నాయకత్వము ప్రజల అనురాగముచే, భక్తి ప్రపత్తులచే ఏర్పడినదిగాని ఎదిరించి, భయపెట్టి సంపాదించినదికాదు. ప్రజలకు వారివిడల ఎంత అనురాగమో ప్రజలపట్ల వారు అంత ప్రేమను చూపించేవారు. ప్రపంచమంతా వారి అనికృషి చేసిన మహాత్ముని గుణ గణ వర్ణనము వివిధముగా చేయగలము. హరిజనులు, పతిత జాతులు అంటే వారు చూపిన శ్రద్ధ, అంటరానితనాన్ని నిర్మూలించడానికివారు చేసిన మహత్తర కృషి, వారుసాగించిన ఉద్యమాలు మహోత్కృష్టమైనవి. వారి దివ్యభక్తి సత్యశీలము దయా దాక్షిణ్యము తరువాత తరాలవారికి గొప్ప ఆదర్శముగా నిలిచిపోయినవి."

డా॥ బూర్గుల రామకృష్ణారావుకు స్వాగతం

హైదరాబాద్, ఏప్రిల్ 16: ఉత్తరప్రదేశ్ గవర్నరు పదవినుండి విరమించిన డా॥ బూర్గుల రామకృష్ణారావు, వారి భార్య శ్రీమతి అనంతలక్ష్మి, పరివారంతోపాటు ఇవాళ ఢిల్లీనుండి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో రాజధాని నగరానికి వచ్చినప్పుడు స్టేషన్‌లో వారికి హార్దిక స్వాగతము ఇవ్వబడింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, మంత్రి శ్రీ మూసల రాజుబంధ్రారెడ్డి, హైదరాబాద్ కార్పొరేషన్ శ్రీ కొండపల్లి రామకేశవరావు ప్రభృతులు వారికి స్వాగతమిచ్చారు. డా॥ రామకృష్ణారావు బర్కత్‌పురలోని తమ నివాసానికి వెళ్ళిపోయారు

ఓరాన్ టెలిఫోన్ కార్యాలయం ఓ. ఏ. ఎస్. వారి అధీనం

ఐదున్నరగంటలసేపు సర్వాధిపత్యం: విశ్వవిద్యాలయంలో ప్రేలుళ్లు; అస్తిత్వం

ఓరాన్, పశ్చిమ అల్జీరియా, ఏప్రిల్ 16:

అల్జీరియా ఫ్రాన్సు అధీనమై వుండాలనే దౌర్జన్యవాదుల రహస్య సైనికసంస్థ ఓ. ఏ. ఎస్. కు చెందిన దాదాపు 100 మంది నిన్న టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి కార్యాలయాన్ని ఐదున్నర గంటలసేపు తమ ఆక్రమణలో వుంచుకొన్నారు.

ఎక్స్‌ఛేంజిచుట్టూ వున్న పోలీసు రక్షకులను ఓ. ఏ. ఎస్. వాడు ముందు పెట్టుకొని ప్రశాంతంగా కార్యాలయాన్ని ఆక్రమించాడు. దౌర్జన్యవాదులలో చాలమంది మిలిటరీ దుస్తులు ధరించివున్నారట.

ఆక్రమణ పెద్దపరిక అందరూ రక్షకులను ముందుకుండు వగైరా ప్రాంగు చేసుకొని సైనికులు రాకముందే పరారీ అయినారు.

ఓ. ఏ. ఎస్. సైనికులు టెలిఫోను ఎక్స్‌ఛేంజిని ఆక్రమించుకొన్న మీదట జర్నలిస్టులను అహ్వానించి ప్రతినిధి ఎంతో ధైర్యంగా కూడుతున్నతో చూడవలసిందని కోరారు.

ఛేంచి సైనికదళానికి చెందిన రెండు హెలికాప్టర్లపైన, బాంబరీ విమానంపైన ఓ. ఏ ఎస్. కాల్పులు జరిపారు. ప్రభుత్వదళాలు ఎదురు కాల్పులు చెయ్యలేదు. కేవలం తమ బలిమిచూపే ఉద్దేశంతోనే తిరుగు బాటుదారులు కాల్పులు జరిపారు.

అవసరమైతే బలప్రయోగంతో సైనికులు టెలిఫోన్ ఎక్స్‌ఛేంజిని ఆరు గంటలసేపు మూఆక్రమణలో వుంచ దలచాము. కాబట్టి మిమ్మలను హెచ్చరించడమైంది అని ఓ. ఏ. ఎస్ సభ్యులు నిన్న పుదయం ఎక్స్‌ఛేంజి రక్షకులను హెచ్చరించినట్లు అది విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఎక్స్‌ఛేంజి ఓ. ఏ. ఎస్. ఆక్రమణలో వున్నప్పుడు కార్యాలయానికి 500 గజాల దూరంవరకువున్న ప్రదేశాలలో సైనికదుస్తులు ధరించిన ఓ. ఏ. ఎస్. సభ్యులు సర్వాధిపత్యం వహించారు. ఓరాన్‌నగర మధ్యమంతా వారి ఆధీనంలో వుండిపోయింది.

అల్జీర్స్‌లో ప్రేలుడు

అల్జీర్స్, ఏప్రిల్ 16: నిన్న అల్జీర్స్ విశ్వవిద్యాలయం రెక్టార్ కార్యాలయంలో ప్రేలుడు సంభవించగా ఐదుగురు సైనికులు గాయపడ్డట్టు సైనికాధికారులు ప్రకటించారు. పశ్చిమశివరిలో శిబిరం ఆనుకొని యూనివర్సిటీ భవనంవుంది. ప్లాస్టిక్ బాంబులు ప్రేలడంవల్ల మూడు అంతస్థులు ధ్వంసమైనవి.

విశ్వవిద్యాలయాన్ని ముస్లిం దుర్వదనల అల్జీరియా ప్రభుత్వానికి అప్పగించి వేయమన్నట్లు ప్రకటన వెలువడగానే విశ్వకళాపరిషత్తు భవనాలలో చాలా ప్రేలుడులు సంభవించినవి.

తూర్పు అల్జీరియాలో బోన్‌లో కూడా అల్లరులు జరిగినవి.

ముస్లిమ్లందు అనుసరించదగు మార్గం గురించి చర్చించేందుకై అల్జీరియా జాతీయవాదుల అగ్రనాయక సమావేశం ట్యూనిస్‌లో సోమవారం నాడు (ఏప్రిల్ 16) జరుగుతుంది.

మద్రాస్, ఏప్రిల్ 14: కేంద్ర రైల్వేలో డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. పంతిని శ్రీ కె. బి. రావు స్థానానికి దక్షిణరైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుగా నియమించారు.

శ్రీ కె. బి. రావును రైల్వేబోర్డుకు కమర్షియల్ డైరెక్టరుగా బదిలీచేశారు. శ్రీ రావు నూతనపదవి స్వీకరణకుగాను ఇవ్వాళ బయలుదేరి న్యూఢిల్లీ వెళ్లారు.

హుకుమ్ సింగుకు పియస్‌పి మద్దతు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: నేడిక్కడ సమావేశమైన పార్లమెంటు ప్రజా సోషలిస్టు సభ్యులు లోక్ సభ సభాపతి పదవికి సర్దార్ హుకుమ్‌సింగును బలపరచాలని నిర్ణయించారు.

ఆ ధ్యర్థి యొక్క "యోగ్యత, దృష్ట్యా, తాటా నిర్ణయం తీసుకున్నామని పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

18 మంది పార్లమెంటు సభ్యులు హాజరైన యీ సమావేశానికి పియస్‌పి పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ గంగాశరణ్ సిన్హా అధ్యక్షత వహించారు.

గ్రైమిక్స్ పోట్ గెలవండి

రూ.8,000

నగదు బహుమానాలుగా

- 1వ బహుమానము రు. 3,500
- 2వ బహుమానము రు. 1,000
- 3వ బహుమానము రు. 500
- 30 బహుమానములు బహుమానము ఒక్కొక్కింటికీ రు. 100

ముగింపు తేదీ మే 31. 1962

గ్రైమిక్స్ మీ బిడ్డ ఆరోగ్యానికి
మీ మందుల దుకాణం నుంచి
ఎంట్రీ కూపను పొందండి

NATIONAL BG 11862



హఠాత్తుగా అణ్వస్త్ర యుద్ధంవస్తే...

అమెరికా అధ్యక్షుని రక్షణకు ప్రత్యేక విమానం

వాషింగ్టన్, ఏప్రిల్ 13. అమెరికాపై ఆకస్మికంగా హఠాత్తుగా అణ్వస్త్రాలతో దాడిజరిగితే, అమెరికా అధ్యక్షుని, తదితర ప్రభుత్వ ఉన్నతాధికారులను రక్షించడానికి ఒక ప్రత్యేక విమానాన్ని తయారుచేసినట్లు పెంటగాన్ వెల్లడించింది.

తొలకటయినవిమానాలు మూడుతయారయాయి. వాటిల్లో ఒకటి ఏతీరులోనయినా ఉపయోగించుకోవచ్చు ఈ విమానాలు రోజుల తరబడి ఆకాశంలో విహరించగలవు. ఇవిరెండు నెలలక్రిందట తయారు చేయబడినప్పటికీ, ఇంతవరకు రహస్యంగా వుంచారు. వీటిల్లో వార్తా సౌకర్యాలన్నీ సమకూర్చారు.

ఉపగ్రహాలద్వారా వర్తమానాలు

కామన్‌వెల్తు మహాసభ విజ్ఞప్తి

లండన్ ఏప్రిల్ 13: ప్రపంచంలోని వివిధదేశాలకు సమాచారాలను పంపడానికి అంతరిక్ష నౌకలను వినియోగించుకోవాలని, అందుకొరకు ఆకాశరాజ్యాలన్నీ సమిష్టిగా కృషిచేయాలని బ్రిటిష్ కామన్‌వెల్తు మహాసభ కోరింది. ఉపగ్రహాలద్వారా వర్తమానాల సంపేషణయంత్రాలపై ఈ మహాసభలో ప్రముఖ శాస్త్రవేత్తలు చర్చించి 28 నుంచి తర్వాతి జరుగుతున్నారు కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, భారత్, పాకిస్తాన్, సిలోన్, ఘనా, నైజీరియా, సియెర్రా లియోనా, కొడీషియన్ రిపబ్లిక్ దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ఉపగ్రహాలద్వారా వర్తమానాలు వినిపించేదేశాలకు చేరవేయడం సులభ్యమని, కాని అది ఆచరణలో పెట్టడానికి ముందు చాలా పరిశోధన, ప్రయోగాలు జరుగవలసివుందని ఈ మహాసభ అభిప్రాయపడింది.

ఈ ప్రయత్నంలో ఆసక్తి చూపుతున్న అమెరికా, ఇతర యూరోపియన్ దేశాలతో త్వరలోనే సంప్రదింపులు జరగాలని మహాసభ నిర్ణయించింది

అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్శిటీ ఆచార్యుడు డా॥ రాబర్ట్ ఎస్. గొహన్ ఇటీవల మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ లక్ష్మణస్వామిమొదలియార్‌ను కలుసుకున్నప్పటి చిత్రం.

ఆవుపేడనుండి విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే యంత్రం

వ్యవసాయపరిశోధనాసంస్థకృషిజయప్రదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: ఆవుపేడనుండి విద్యుచ్ఛక్తిని పుట్టించే యంత్రానికి ఇటలీ భారతీయ వ్యవసాయ పరిశోధనాసంస్థ రూపకల్పనచేసి దానిని విజయవంతంగా ప్రయోగిస్తున్నది. ఈ యంత్రం వ్యవసాయావసరాలకు నీటి పంపులద్వారా నీటిని సరఫరా చేస్తుంది.

సంస్థ పశుసంరక్షణ విభాగంలోపుట్టి చేయబడిన గోధనం కొత్తరకాలు ఇది వరలోని వాటికన్నా మేలిమి రకానికి చెందినట్లు తెల్పబడింది. వాటిని వచ్చే సీజన్‌లో విస్తృతి వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడిన జిల్లాల్లో ప్రయోగించి చూడటానికి విడుదల చేస్తారు.

ఇంకొక విభాగంలో విటమిన్లు అధికంగా గల శెనగపిండి కొత్తరకపు ప్రాతఃకాల ఆహారాన్ని కనుగొన్నారు.

ఈ సంస్థలోని వివిధ విభాగాలను చేడు సంస్థ అధికారులు పత్రికా ప్రతినిధుల జట్టుకు చూపించారు. ఈ సంస్థ పరిశోధక సిబ్బంది మార్గదర్శకత్వంలో భారీపేద్యపు పారధ్య పథకం అమలు చేయబడిన రెండు పనిమాప గ్రామాలను కూడ పత్రికా ప్రతినిధులజట్టుమాశారు. అవట ఆధునిక పద్ధతులపై సేద్యం జరుపబడుతున్నది. అందువల్ల ఇదివరలో ఏకరానికి 15 మణుగులుపండుతున్న గోధుమ పంట 25 మణుగులకు పైగా పెరిగింది. ఈ పథకం ఢిల్లీ పరిసరాల్లో కల 19 గ్రామాలలో నిర్వహింపబడుతున్నది.

ఈ గ్రామాలలోని ఒక గ్రామంలో ఆవు పేడనుండి వాయువును పుట్టించే కర్మాగారం ఏర్పాటు చేయబడింది. అంతకన్నా పెద్దది పరిశోధనా సంస్థలో పనిచేస్తున్నది. గ్రామంలోని ఆ కర్మాగారం గ్రామ ప్రజలకు కావల్సిన ఇంధన, విద్యుద్దీప అవసరాలను తీరుస్తున్నది.

ప్రస్తుతం విద్యుచ్ఛక్తి సరఫరా లేని ప్రాంతాలలో ఈ వాయువుత్పత్తి యంత్రాలను ప్రచారంలోకి తేవటానికి అధికారులు ఆలోచిస్తున్నారు.

సంస్థ తయారుచేసిన ప్రాతఃకాల ఆహారంలో విటమిన్ 'ఏ' 85 శాతం వున్నట్లు కనుగొనబడింది. అది ప్రత్యేకంగా పసిపిల్లలకు పుష్టికరమైన ఆహారం. సంస్థ కొత్తరకపు గోధుమ విత్తనాన్ని కనుగొన్నది. అది మామూలు దానికన్నా 10 శాతం ఎక్కువ పంట నిస్తుంది.

బంజరు భూములకు పట్టాలు

ముఖ్యమంత్రికి నూజివీడు తాలూకాకాంగ్రెసు విజ్ఞప్తి

హనుమకొండ, ఏప్రిల్ 11: ఈ నెల 9 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిని తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆలపాటి లక్ష్మయ్య జాతీయకాంగ్రెస్ విజయవాడ ప్రభుత్వ అతిథిగృహంలో కలుసుకొని, యీ క్రింది విజ్ఞప్తులు చేశారు.

ఈ తాలూకాలో 15 వేల బంజరు భూములను పేదరైతులు సాగు చేసుకొనుచున్నారని, వారికు రైతులకు పట్టాలు యిస్తే బాగుంటుందని పత్రికలు సమర్పించారు.

తిమ్మిరేకు ప్రాజెక్టు అయకట్టు క్రిందకు ముసునూరు బ్లాకులోని వేలుపుచర్ల, బలివ, కలపల్లి, ముసునూరు, గొల్లపురం, మొదలగు గ్రామాలను చేర్చాలని, చేర్చినవాటిపై అధికారులు తొలగించినందువలన రైతులకు ఎంతో నష్టము కలగనున్నదని, వీరు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

రాయబారవర్గం వారికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ మీరు కోరిన కోరికలు గొంతెమ్మ కోర్కెలు కావని అధికారులతో సంప్రతించి తగు న్యాయం కలుగచేస్తానని వారికి హామీ యిచ్చారు.

ఈ ప్రతినిధివర్గంవారు రవాణా శాఖా మంత్రినికూడా కలసి నూజివీడుడిపోలో బస్సుల అధ్వాన్నస్థితిని కూడ తెలియచేశారు.

గణతంత్ర పరిషత్ మాజీ అధ్యక్షుడు

స్వతంత్రపార్టీనుంచి రాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ధూపనేశ్వర్, ఏప్రిల్ 18. గణతంత్ర పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీరామ ప్రసాద్ మిశ్రా స్వతంత్రపార్టీ నుంచి నేడు రాజీనామా చేశారు. తమ రాజీనామాను తీంతి ద్వారా ఒరిస్సా స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్ దేవకు తెలియచేశారు. పార్టీ నుంచి విడిపోవడానికి ఆయన కారణాలేవీ తెలియచేయలేదు.

గతి పదేళ్లలో శ్రీమిశ్రా పరిషత్‌లో వివిధ నాయకత్వాలను స్వీకరించారు. 1960 లో కాంగ్రెసు - గణతంత్ర మిశ్రమ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. శ్రీ మిశ్రా రాజీనామా రాష్ట్ర స్వతంత్రపార్టీకి గట్టి దెబ్బగానే చెప్పవచ్చు.

ప్రధాని శ్రీ నెహ్రూకు చౌ అభినందనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18. మరొక అయిదేళ్ళపాటు భారత ప్రధానమంత్రి పదవిని స్వీకరించిన సందర్భంలో శ్రీ నెహ్రూకు చౌ-ఎన్-లై తమ అభినందనలు విన్నవేబుల్ ద్వారా తెలియచేశారని సోవియట్ వార్తాసంస్థ ప్రకటించింది.

కృష్ణా-గోదావరి జలాల సమస్య:

అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవలసి వస్తుంది

గుల్షాతీ సంఘం విచారణపై మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) నెల్లూరు, ఏప్రిల్ 16:

"కృష్ణా గోదావరి నదీజలాల వివాదములో జాస్తిగా నష్టపడేది నెల్లూరు, కడపజిల్లాలు. గుల్షాతీ కమిషన్‌ద్వారా న్యాయం జరుగకపోతే ప్రధానమంత్రి శ్రీ నెహ్రూవరకు వెళ్లవలసివస్తుంది. అవసరమైతే కోర్టుకు కూడా పోవలసివస్తుంది పాధ్యమైనంతవరకు రాజీగా పోవడము మంచిది. అయితే మన హక్కులకు మాత్రము భంగము రాకూడదు" అని ఇరిగేషన్, విద్యుత్‌శాఖలమంత్రి శ్రీ ఆనెం చెంచుసుబ్బారెడ్డి అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి కోవూరు అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భములో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా చెప్పారు: "కోవూరు తాలూకాలో ప్రభుత్వము ఒకవంతు, ప్రజలు మూడువంతులు భరించి కార్యక్రమాలు అమలుజరగాలి, ధనికులు పున్న ప్రాంతము ఇది. వారు మూడు వంతులు భరిస్తే మిగిలేడబ్బును పేద ప్రాంతాల అభివృద్ధికి వినియోగించవచ్చును.

కొన్ని బ్లాకుప్రాంతాలలో పేనిన రోడ్లు అరుకులలపోయి కొద్ది తిరిగి పోవలసి వస్తున్నది. దీనికు వాడి ఆవేశము పున్నప్పుడే దీనికు కొనుపడుతుంది గాని, బ్రిటిష్ హయాంలోమాదిరి కంట్రాక్టులద్వారా ధనము గడించాలనే భావము పనికిరాదు. ఉత్సాహముతో పనిచేయాలి."

పూర్వము గ్రామాలు ఎల్లావుండేవో నిశరించి గ్రామాలను మరల ఆస్థితికి తీసుకొని వెళ్లాలని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

పథకం శ్రీ యస్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీ గుడూరు శ్రీనివాసులు రెడ్డి స్వాగతపత్రము సమర్పించారు. వి. డి. ఒ. రామచంద్రయ్య గారు నివేదిక సమర్పించారు. శ్రీ వి. అయ్యపురెడ్డి వందన సమర్పణ చేశారు

నెల్లూరు ధర్మల్ కేంద్రం పరిశీలన

మంత్రిగారు నెల్లూరు ధర్మల్ కేంద్రమును పరిశీలించారు. అక్కడ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి అధ్యక్షతను సభ జరిగింది.

ధర్మల్ కేంద్రము ఉద్యోగులు విన్నవించుకున్న ఇబ్బందులను విని, అవసరమైన సహాయం చేస్తామని మంత్రిగారు చెప్పారు. మంత్రిగారి గౌరవార్థము కావలి పట్టణ శ్రీ జి. సి. కొండయ్య ఆల్పాహార విందు చేశారు. శ్రీ కొడ్డి సుబ్బారెడ్డి పెద్ద విందు చేశారు.

ఆతరువాతి మంత్రి మునిసిపల్ కార్యాలయమును కూడా సందర్శించారు. అప్పుడు అక్కడి సిబ్బంది తమ ఇబ్బందులను మంత్రిగారికి విన్నవించుకున్నారు.

జలాధారాల అభివృద్ధి

శ్రీ గుల్షాతీ సూచన

మద్రాసు, ఏప్రిల్ 16: జిల్లాలోని పదులక్రిందనున్న ప్రాంతాలను సంఘటిత పద్ధతిలో అభివృద్ధి చేయడంద్వారా జలాధారాలను శిక్షితంగా చేయాలని గుల్షాతీ సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. డి. గుల్షాతి నిన్న యిక్కడ సూచించారు.

తీరప్రాంతాలను సంఘటిత పద్ధతిలో అభివృద్ధి చేయడంవల్ల పదులసంఖ్యలో వివిధ ప్రయోజనాలను పొందవచ్చునని, నీటిపారుదల విద్యుచ్ఛక్తి సౌకర్యాలకే గాక, ప్రతి నదిపై కొన్ని ఒక్కొక్క ప్రాజెక్టును నిర్మించి వాటిద్వారా ఆ ప్రాంతపు అవసరాలను తీర్చుకొనడానికికూడా తాత్పర్యతి ఉపయోగపడుతుందని శ్రీ గుల్షాతి చెల్లడించారు.

భారత ఇంజనీర్ల సంస్థ (మద్రాసు) సమావేశంలో జలాధారాల అభివృద్ధి అనే విషయంపై మాట్లాడుతూ, తెలిపినదు సూచించిన పద్ధతి కృష్ణా గోదావరి నదీజలాలు వినియోగించుకునే వివాదంతో ఏమాత్రం సంబంధంలేదని శ్రీ గుల్షాతీ స్పష్టం చేశారు. జలాధారాలు సమీపించి తీర ప్రదేశాలను అభివృద్ధి పరచాలే గాని, వాటి వినియోగ పద్ధతి మార్చరించి కాదని, ట్రాన్సిమిషన్ తీగల ద్వారా దూర ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని చేరవేసినట్లే, అదేవిధంగా నీటి పారుదల సౌకర్యాలను దూర ప్రదేశాలకు కూడా కలిగించవచ్చునని సూచించారు.

ఒక నగరానికి మంచినీటి సరఫరాను చాలా దూర ప్రదేశాలనుంచి చేరుకలపి వచ్చినప్పుడు అటువంటి ప్రాజెక్టుకు నీటిపారుదల పథకాలతో కలిపిన సందర్భాలేవయినా ఇతరదేశాలలో జరిగినవా అని మద్రాసు ఇంజనీర్ల సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. టి. రాఘవన్ ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడా అటువంటి సందర్భం ఏర్పడినట్లు కనిపించదని శ్రీ గుల్షాతీ సమాధానం చెప్పారు. అయితే మద్రాసు నగర స్థితి ఇతర నగరాలతో పోలిస్తే నీటి సరఫరా విషయంలో చాలా వెనుకబడి వున్నట్లు తాము కనుగొన్నామని చెప్పారు

నిజలింగప్ప ఉప ఎన్నికలో పోటీ

గెలిస్తే ముఖ్యమంత్రి పదవి లభ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: మైసూరు కాంగ్రెసు అధ్యక్షులు [మొన్న ఎన్నికలలో ఓడిపోయారు] శ్రీ నిజలింగప్ప అసెంబ్లీకి బగల్‌కోట్ (బీజాపుర్ జిల్లా) నుంచి జరిగే ఉపఎన్నికలో పోటీ చేస్తారని అక్కడినగర అయన గెలిస్తే మైసూర్ ముఖ్యమంత్రి పదవి లభ్యంకాగలదని లాంఛనర్గాల ద్వారా తెలుస్తోంది

ప్రస్తుతం మంత్రివర్గ సభ్యుడు శ్రీ కాంతి శ్రీ నిజలింగప్పగ్రూపే. చేడు సమావేశమైన కేంద్ర పార్లమెంటరీబోర్డు మైసూర్, పశ్చిమ బెంగాలలనుంచి ఉపఎన్నికలకు వచ్చిన నామినేషన్లను పరిశీలించింది.

క్రొత్త

ప్రోటెక్స్ అన్నింటికీ పనికివచ్చే టాల్కం పౌడరు. కుటుంబములోని వారందరూ వాడుటకు దివ్యమైనది



చక్కని సువాసన, సర్వ ప్రయోజనకరమైన మేలు రకం టాల్క్ కలది ప్రోటెక్స్. స్నానాల తరువాత, ఎండ రోజులలోను కుటుంబంలో ప్రతి వారు వ్రాసుకోదానికి ఆదర్శ ప్రాయమైనది. అతి తక్కువ, చవక ధరకు పెద్ద డబ్బా నిండా వచ్చే ప్రోటెక్స్ కొనుక్కోండి.

ప్రోటెక్స్

అన్నింటికీ పనికివచ్చే టాల్కం పౌడర్

PTP 6 7 TEL.



పుత్రులగా పుట్టిన తప్పారుకదా? ఆ, తప్పకుండా అని సంతకపడియా ... తప్పకోకనా, పిల్లకంగాను పుట్టిన కారణింపి పోలా గొంపలిక ... మురికిలోగం క్రిమంతు, (కారణించుటకు లైఫ్‌బాయ్‌వంటి సబ్బుకీలేదు. దాని, కైవరాయి చైతన్య పిల్ల ... పిల్లలందరిలో అందరి శరీరం ఆరోగ్యవంతం.

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

L.30-X31 TL

పశ్చిమ బెర్లిన్‌కు మార్గాలపై అంతర్జాతీయ అజ్ఞాయిపీ

డీన్ రస్క్ కొత్త ప్రతిపాదన: తూర్పు జర్మనీ ప్రతినిధులకు స్థానం

వాషింగ్టన్, ఏప్రిల్ 16: పాశ్చాత్య దేశాలవారు పశ్చిమ బెర్లిన్ వెళ్ళేందుకు గల మార్గాలపై అజ్ఞాయిపీకి ఒక అంతర్జాతీయసంఘాన్ని ఏర్పాటుచేయాలని విదేశాంగమంత్రి డీన్‌రస్క్ సూచించినట్లు తెలిసింది.

ఈ సంఘంలో తూర్పు జర్మనీప్రతినిధులకు కూడా స్థానం వుంటుందిట. అయితే ఇందుకు ఒప్పుకోవటంవల్ల తూర్పు జర్మనీని పాక్షికంగా పైకి గుర్తించినట్లు అవుతుందని అభిజ్ఞవర్గాల వారు అన్నారు.

శ్రీ రస్క్ ప్రతిపాదన పాశ్చాత్య మిత్రదేశాలకు అందజేయబడిందట. వచ్చేవారం వాషింగ్టన్‌లోని పోలియట్, రాయబారి అమెరికా విదేశాంగ మంత్రి జరుపనున్న సంప్రతింపులకు ఈ ప్రతిపాదన ప్రాతిపదికగా వుండగలదని భావిస్తున్నారు.

ఏ దేశ్టా వున్నా, పశ్చిమ బెర్లిన్‌కు గల మార్గాలను ఎట్టి అవరోధం లేకుండా మూడవలసిన తుది బాధ్యత రష్యాదేనని ముఖ్యంగా రష్యా కనక తూర్పు జర్మనీలో చేరే ఒడంబడిక చేసుకొంటే ఈ విషయమై అమెరికా గట్టిగా పట్టుపడుతుందనీ అభిజ్ఞవర్గాల వారు అన్నారు.

'ఆస్ప్రో' వేసుకోండి తలనొప్పినుండి స్వస్థత పొందండి

ఈ పేరిపోయేలా నొప్పిగా ఉంటే ఎందుకు బాధపడతారు? 'ఆస్ప్రో' వేసుకోండి. మీకు నొప్పి పోయినట్లు తూస్తారు మీకు అత్యవసరమైన సమయం కలగనుకుంటే కాని తరువాత కలిగే మందగాడి దుష్ప్రభావ రేక నిస్తాయి ఉండదు.

'ఆస్ప్రో' నొప్పిని, తల నొప్పిని కొంచెమరియు పళ్లనొప్పులను మరియు ఒళ్లు నొప్పులను పోగొట్టుతుంది.

కొన్ని రోగాల బాధలను తగ్గించే మందులకు అన్నింటి కంటేనూ ఆస్ప్రో కరోనరీ గుణకారిగా ఒక మందును కాని ఏ మందు చూపించేది అది మిమ్మల్ని హాయిగా, శాంతిగా మరియు దాహంగా ఉంచుతుంది —అదే 'ఆస్ప్రో'!

N విశాఖపట్నంవారి తయారు

వెంటనే గుణము — కలిగించే మందును వెనకా ముందూ చూడక వేసుకోండి!

'ఆస్ప్రో' చేకూర్చే ఆరోగ్యము పొందండి

హాయిగా - తాజాగా - వుషారుగా ఉండండి

ASPRO TEL

పంచాయితీ ఉత్సవాలలో కవి, పండితులకు సన్మానం

మంత్రి అప్పారావు అధ్యక్షతన కవిసమ్మేళనం

హైదరాబాదు, ఏప్రిల్ 11: మూడు రోజులపాటు జరిగిన పంచాయతీరాజ్ ఉత్సవాల సందర్భంలో నేటిసాయంత్రం రాష్ట్రంలోని ప్రముఖ కవులకు సన్మానంచేశారు.

పంచాయితీల నిర్వహణ, సమస్యలు, సాధక బాధకాలు మొదలయినవి ఈ పుస్తకాలలో సుదీర్ఘంగా చర్చించారు. మిర్యాలగుడాకు చెందిన ఏడు పంచాయితీల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.

తెలుగు ఉర్దూ కవి సమ్మేళనాలు ఏర్పాటుచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖాధిపతి ఆచార్య కె. లక్ష్మీనరసిం, సంస్కృత విద్వాంసులు శ్రీ కె. లక్ష్మణశాస్త్రి, శ్రీ ఎ వీరభద్రరావులను సన్మానించారు. రాష్ట్ర మద్యనిషేధ అభ్యర్థి శాఖా మంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

వైశాఖమేళా

హైదరాబాదు, ఏప్రిల్ 11. ఆంధ్రప్రదేశ్ పంజాబీసభ ఈ సంవత్సరము ఏప్రిల్ 14, 15 తేదీలలో "వైశాఖ మేళా"ను పెద్దఎత్తున ప్రదర్శనమైదానములో జరుపదలచారు

మహమ్మద్ రఫీ, గీతాదత్తా, స్వర్ణలత, శ్రీమతి జిక్కీ, రాజాలను కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు

పంజాబ్ సాంస్కృతికబృందము, లలితకళా అకాడమీ కళాకారులు కూడా మేళాలో పాల్గొంటారు హాస్యచక్రవర్తి ఓంప్రకాష్ కార్యక్రమంకూడా వుంటుంది. కార్యక్రమాలు రోజూ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయి.

దక్షిణాఫ్రికాతో సంబంధాలు

నైజీరియాప్రధాని ప్రకటనకు దాదా విచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: దక్షిణాఫ్రికాతో దౌత్యసంబంధాలు పెట్టుకోవడానికి, దక్షిణాఫ్రికా సందర్శించడానికి, నైజీరియా ప్రధాని సర్ అబుబకర్ తఫావాబలేవా సుముఖత వెలిబుచ్చినట్ల దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ యూసఫ్ దాదూ ఆశ్చర్యం, బాధ, వెల్లడించారు.

ఆసియా-ఆఫ్రికా, ప్రపంచ వ్యవహారాలపట్ల "నేటిదక్షిణాఫ్రికా" గురించి మాట్లాడుతూ దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై పోరాటం జరపే విషయంలో విశ్వవ్యాప్తంగా తర్కాలు తీసుకొనున్న ఈ తరుణంలో ఇలా సంప్రదింపులు జరిపడం చాలా విచిత్రంగా వుందన్నారు. ఇప్పటికే నైజీరియా ప్రధానికి శాంతిక కేసులో సవరణ చేస్తారని చెప్పారు ప్రస్తుతం దక్షిణాఫ్రికా పరిస్థితులు భయంకరంగా వున్నవని తెలియజేశారు. "చాలకూలి రాజ్యాధికారు"-తెల్లవారి సమస్య, గడ్డలపు-వలె దక్షిణాఫ్రికా నేడు తయారవుతున్నదని, అదే ప్రభుత్వ విధానమని వర్ణించారు. ప్రతి ఆఫ్రికన్ తెల్లకాపరి కైలాకోళ్ళక తప్పనిసరిగా కావాలని కలకన్నారు. శ్వేతేతర ప్రజల కాంగ్రెసు ఇప్పుడు స్వతంత్రత్యోలాటానికి ప్రజలను సన్నద్ధం చేస్తున్నదని, ఒక పథకం రూపొందించిందని వివరించారు.

లోపల భాగములన్నిటి నిర్మాణమునకు మరియు అలంకరణకు తెలివిగా ఎంచుకోవలసినది.

జాలీ బోర్డ్

ఆధునికమైన బల్ల

జాలీ బోర్డ్—దారక దేశములోనికెల్ల అగ్రగణ్య మైక హార్డ్‌బోర్డ్ డిస్ట్రిబ్యూటింగ్ స్టోర్లు. కార్యాలయ, ఆఫీసుల మరియు ఆధునిక గృహములలో ఉపయోగమునకు అది దివ్యమైనదిగా ఉంటుంది. అది దిట్టముగా, శాశ్వతంగా, మన్నికైనదిగా మరియు ఎంతో ఆకర్షణ కలిగించేలా ఉంటుంది అది రీతికరణ చేశ. పీలుకు పడదు మరియు విడిపోదు.

పొడుపునుకూడ చేకూరుస్తుంది— జాలీబోర్డ్ ఎంతో పొడుపు చేకూరుస్తుంది. దాని దర ఆశ్చర్యకరముగా తక్కువే కాకుండా రంగు వేయు సమయంలో బట్టలు మరియు శ్రమలో 50% వరకు పొడుపు చేకూరుస్తుంది.

జాలీ బోర్డ్ పేరును జ్ఞాపకముంచుకోండి...అది నాణ్యతకూ పేరుగాంచినది!

ఇంకా వివరములకు మా ఎడ్రసుకు వ్రాయండి:

అనిల్ హార్డ్‌బోర్డ్స్ లిమిటెడ్ ఎమ్మెస్ ఇన్సూరెన్స్ బిల్డింగ్, నర్ పిరోజ్‌షా మెహతా రోడ్, బొంబాయి.

ESTA 5-AHL-6 TEL

Printed and Published for Nageswara Rao Estates (Pr.vate) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor S Sambhu Prasad. Phone: Madras: 22244 & 21747 Hyderabad 5703,